గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్

తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 160, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, సోమవారం - 15- జూలై - 2024
PUBLISHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## తాడేపల్లి గంగానమ్మ ఆలయ పునర్ నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి

మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలోని గంగానమ్మ ఆలయ పునర్ నిర్మాణ ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి పాల్గొన్నారు. గంగానమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడాలని గంగానమ్మ తల్లిని వేడుకున్నామని తెలిపారు. ఆలయ పునర్ నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సీనియర్ నేత దొంతిరెడ్డి సాంబిరెడ్డి, కమిటీ సభ్యులను అభినందించినట్టు వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చానని లోకేశ్ వివరించారు. ఈ మేరకు ఫొటోలను కూడా పంచుకున్నారు.



## ఆకాశం నుంచి కుప్పకూలనున్న 20 ఉపగ్రహాలు!

నిర్ధారించిన ఎలాన్ మస్క్ కు చెందిన ప్రైవేటు అంతరిక్ష సంస్థ స్పేస్ ఎక్స్

ప్రయోగ సమయంలో చోటుచేసుకున్న సాంకేతిక లోపం వల్లేనని ప్రకటన




## ‘ఉప’ సమరంలోనూ ఎన్డీఏకి షాక్?!

దూసుకెళుతున్న ఇండియా కూటమి..

పశ్చిమబెంగాల్: 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన మేర ప్రదర్శన చూపించలేకపోయిన బీజేపీ- ఎన్డీఏ కూటమికి మరో షాక్?! ఏడు రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు ఇటీవలే ఎన్నికలు జరగ్గా, వాటి ఓట్ల లెక్కింపు ప్రక్రియ శనివారం కొనసాగుతోంది. కాగా ఈ 13 సీట్లల్లో ఇండియా కూటమి ఇప్పటికే రెండు స్థానాల్లో విజయం సాధించి, మరో 9 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. భారతీయ జనతా పార్టీ కేవలం రెండు స్థానాల్లో మాత్రమే ఆధిక్యంలో కొనసాగుతోంది.2024 లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్ల టార్గెట్ పెట్టుకుంది ఎన్డీఏ కూటమి. బీజేపీ సొంతగా 350 సీట్ల లక్ష్యాన్నిపెట్టుకుంది. కానీ మోదీ నేతృత్వంలోని బీజేపీ సొంతంగా మెజారిటీ సైతం దక్కించుకోలేకపోయింది. ఈ పరిణామాల మధ్య 13 అసెంబ్లీ సీట్లకు జరిగిన ఉప ఎన్నికల సమరం ఆసక్తిగా మారింది.లోక్‌సభ ఎన్నికల్లో 99 స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్ తాజా ఉప ఎన్నికల్ల ఉత్తరాఖండ్‌లో రెండు స్థానాల్లో, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో

# ఏముంది నా దగ్గర ఇవ్వడానికి?

కాంగ్రెస్ లో చేరికలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన

కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ నుంచి భారీగా వలసలు

తాము చేస్తున్న మంచి పనులకు అండగా నిలిచేందుకు వస్తున్నారన్న రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ పని అయిపోయిందన్న వాళ్లు ఇప్పుడెక్కడా కనిపించడంలేదని ఎద్దేవా



తెలంగాణ అధికార పక్షం కాంగ్రెస్ పార్టీలోకి విపక్షాల నుంచి భారీగా వలసలు వస్తుండడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు తమ ప్రభుత్వాన్ని పడగొడతామన్నారని, ఇప్పుడు వాళ్లే కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పని అయిపోయిందన్న వాళ్లు ఇప్పుడు ఏం చేస్తున్నారో తెలుసా... వాళ్ల పార్టీలో ఎవరున్నారో, ఎవరు లేరో లెక్కపెట్టుకునే పనిలో ఉన్నారు అని దెప్పిపొడిచారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసే తమ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తన వద్ద నేతలకు ఇవ్వడానికేమీ లేదని, అయినా గానీ తాము చేస్తున్న మంచి పనులకు మద్దతుగా నిలిచేందుకే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో మిగతా..2లో

## 48 ఎక్స్ ప్రెస్ రైళ్లలో 96 కొత్త జనరల్ బోగీలు




హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల నుంచి ప్రయాణించే 48 ఎక్స్‌ప్రెస్ రైళ్లలో 96 కొత్త జనరల్ బోగీలు అందుబాటులోకి తీసుకొచ్చింది ఇండియన్ రైల్వే. వీటిలో సికింద్రాబాద్, కాకినాడ, తిరుపతి, విశాఖపట్నం, మచిలీపట్నం, విజయవాడతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ రైళ్లు రాకపోకలు నడుపుతున్నాయి. మరో 17 ఇతర రైళ్లకు జనరల్ బోగీలు నవంబర్‌లో అందుబాటులోకి తీసుకొస్తారు.అదనపు కోచ్‌లను ఏర్పాటు చేసే రైళ్లు :1. 12703/12704 హౌరా- సికింద్రాబాద్ ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్,2. 12728/12727 హైదరాబాద్- విశాఖపట్నం గోదావరి ఎక్స్‌ప్రెస్,3. 17016/17015 సికింద్రాబాద్-భువనేశ్వర్ విశాఖ ఎక్స్‌ప్రెస్,4. 22502/22501 న్యూ టిన్సుకియా- ఎస్ఎంవీ బెంగళూరు ఎక్స్‌ప్రెస్,5. 15930/15929 న్యూ టిన్సుకియా మిగతా..2లో

# మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండేను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడం ద్వారా రెండు రాష్ట్రాల అభివృద్ధిని ఎలా సాధించవచ్చనే దానిపై ప్రధాన చర్చ జరిగింది



అమరావతి: ముంబై పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో భేటీ అయ్యారు. షిండే ఆహ్వానం మేరకు సీఎం చంద్రబాబు ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. మహారాష్ట్ర సీఎం అధికారిక నివాసమైన వర్షకు విచ్చేసిన చంద్రబాబుకు ఏక్‌నాథ్ షిండే ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. చంద్రబాబు భేటీకి సంబంధించిన ఫోటోలను మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే ఎక్స్ వేదికగా షేర్ చేసుకున్నారు. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడం ద్వారా రెండు రాష్ట్రాల అభివృద్ధిని ఎలా సాధించవచ్చనే దానిపై ప్రధాన చర్చ జరిగిందని ఏక్‌నాథ్ షిండే తెలిపారు. ఈ భేటీలో కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మహారాష్ట్ర పీడబ్ల్యూడీ మంత్రి దాదా భుసే, శిందే తనయుడు, ఎంపీ శ్రీకాంత్ షిండే ఉన్నారు. ఇరువురు ముఖ్యమంత్రుల మధ్.య దాదాపు అరగంట పాటు చర్చలు జరిగినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ రంగంలో అవకాశాల విస్తరణ అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది.

# శ్రీవారి క్యూలైన్లలో అన్నదానం

- కంపార్ట్మెంటులో ఉండే భక్తులకు, నారాయణగిరి షెడ్స్‌లో అన్నదానం
- 4 హాల్స్ ఉన్న అన్నదాన సత్రంలో ఒక్కో హాల్లో 1000 మంది భక్తులు
- గత 40 ఏళ్లుగా టీటీడీ నిత్య అన్నదానం ఒక మహా యజ్ఞం




తిరుమలలో రెండస్తుల శ్రీ తరిగొండ వెంగమాంబ నిత్య అన్నదాన సత్రంలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు భక్తులకు అన్నప్రసాదాన్ని అందిస్తోంది. 4 హాల్స్ ఉన్న అన్నదాన సత్రంలో ఒక్కో హాల్లో 1000 మంది భక్తులు కూర్చుని భోజనం చేసేలా టీటీడీ వసతి కల్పించింది. అలాగే శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు, కంపార్ట్మెంటులో ఉండే భక్తులకు, నారాయణగిరి షెడ్స్‌లో ఉండే భక్తులకు టిటిడి అన్నప్రసాదాన్ని తరిగొండ వెంగమాంబ నిత్య అన్నదాన సత్రం నుంచే సరఫరా అవుతుంది. గత 40 ఏళ్లుగా టీటీడీ నిత్య అన్నదానం ఒక మహా యజ్ఞంలా నిర్వహిస్తోంది.



## రోజు రోజుకు సీఎం రేవంత్ రెడ్డి దూకుడు ..!! వ్యూహం ఇదేనా..?

హైదరాబాద్ : రోజు రోజుకు సీఎం రేవంత్ రెడ్డి దూకుడు మరింత పెంచుకుంటూపోతున్నాడు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కంటే ఇప్పుడు మరింత ఆలోచనతో ముందుకు వెళ్తే ప్రతిపక్ష పార్టీల నేతలకు నిద్ర లేకుండా చేస్తున్నాడు. ఓ పక్క పాలనా పై ఫోకస్ చేస్తూనే మరోపక్క బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తూ వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ హవ స్పష్టంగా కనిపిస్తే. మిగతా..2లో

## పూరీ ఆలయంలోని రహస్య గదిని తెరిచిన ఒడిశా ప్రభుత్వం



- దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా పూరీ ఆలయానికి గుర్తింపు
- పూరీ ఆలయంలోని రత్న భాండాగారంపై సర్వత్రా ఆసక్తి
- ఆలయ వర్గాలు, అధికారుల పర్యవేక్షణలో తెరుచుకున్న రహస్య గది తలుపులు
- లెక్కింపు చేపట్టనున్న 16 మంది సభ్యుల కమిటీ

# అలాంటి చదువులతో స్కోరు పెరిగినా.. స్కిల్స్ రావు

బట్టీ పట్టడం ద్వారా విద్యార్థుల స్కోరు పెరిగినా వారిలో నైపుణ్యాలు అభివృద్ధి చెందవు

నూతన విద్యా విధానం కింద ఏర్పాటు చేసిన పీఎం ఎక్సలెన్స్‌తో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందుతాయి

మొక్కలు పెంచడం ద్వారా మధ్యప్రదేశ్ యావత్ భారత దేశానికి ఆక్సిజన్ అందించే పని చేస్తోంది



ఇండోర్: మధ్యప్రదేశ్‌లోని మొత్తం 55 జిల్లాల్లో ‘ప్రధానమంత్రి కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్’లను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించారు. ఇండోర్‌లోని అటల్ బిహారి వాజ్‌పేయీ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత 11లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన అమిత్ షా.. ఇండోర్ సహా అన్ని జిల్లాల్లో అభివృద్ధి చేసిన పీఎం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు.

# ప్రియాంకకు... కాంగ్రెస్ పగ్గాలు ?

- వాయనాడ్ నుంచి ఆమె ఎన్నికైన క్షణం నుంచీ రాజకీయాలలో పెనుమార్పులకు అవకాశం ఉంటుంది
- కాంగ్రెస్ పార్టీ సారధ్యం ఆమె చేతుల్లోకి తీసుకునే అవకాశాలు
- వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి ప్రియాంక కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థిగా ముందుకు వచ్చినా ఆశ్చర్యం లేదు
- కాంగ్రెస్ పార్టీలో ప్రియాంక గాంధీకి ఉన్న గుర్తింపే వేరు



న్యూఢిల్లీ :సంకీర్ణ యుగంలో కాంగ్రెస్ నేతృత్వంలో పని చేయడానికి సుముఖత వ్యక్తం చేస్తున్న పార్టీలు కూడా రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి భవిష్యత్ పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీలో ప్రియాంక గాంధీకి ఉన్న గుర్తింపే వేరు. ఆమె దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పోలికలతో ఉంటారనీ, ఆమె మాట తీరు, నిర్ణయాలు తీసుకునే వేగం అన్నీ ఇందిరాగాంధీని స్ఫురణకు తీసుకువస్తాయన్నది మెజారిటీ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల భావన. ఇప్పటి వరకూ ఆమె ప్రత్యక్ష రాజకీయాలలో

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక



## 'ఉప' సమరంలోనూ

# ఎన్డీఏకి షాక్?!

### దూసుకెళుతున్న ఇండియా కూటమి..

మొదటి పేజి తరువాయి

ఒక్కో స్థానంలో ఆధిక్యంలో ఉంది.ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సతీమణి కమలేష్ ఠాకూర్‌ను బరిలోకి దింపిన డెహ్రా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఇప్పటికే గెలిచింది.ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్).. పంజాబ్‌లోని జలంధర్ వెస్ట్ నుంచి మోహిందర్ భగత్‌ను బరిలోకి దింపి తన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి శీతల్ అంగురాల్ పై 37 వేలకు పైగా ఓట్ల తేడాతో విజయం సాధించింది.పశ్చిమ్ బెంగాల్లోని నాలుగు అసెంబ్లీ స్థానాల్లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ తన ప్రత్యర్థులపై ముందంజలో ఉందని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) గణాంకాలు చెబుతున్నాయి. మణిక్తాలా, బాగ్దా, రాణాఘాట్ దక్షిణ్, రాయ్‌గంజ్ అసెంబ్లీ స్థానాలకు జూలై 10న ఉప ఎన్నికలు జరిగాయి. తమిళనాడులోని విక్రావండి అసెంబ్లీ నియోజకవర్గంలో డీఎంకే నేత అన్నియూర్ శివ ఆధిక్యంలో కొనసాగుతున్నారు.హిమాచల్ ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సతీమణి కమలేష్ ఠాకూర్ గెలవగా.. హర్ దీప్ సింగ్ నలగఢ్‌లో ముందంజలో ఉన్నారు. హమీర్‌పూర్‌లో బీజేపీ అభ్యర్థి ఆశిష్ శర్మ ముందంజలో ఉన్నట్టు తెలుస్తోంది.డెహ్రాలో కమలేష్ ఠాకూర్ తన బీజేపీ అభ్యర్థి హెూషియార్ సింగ్‌పై 9వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. హమీర్‌పూర్‌లో బీజేపీ అభ్యర్థి ఆశిష్ శర్మపై కాంగ్రెస్ అభ్యర్థి పుష్పిందర్ వర్మ 1,545 ఓట్ల ఆధిక్యంలో, కాంగ్రెస్ అభ్యర్థి హర్దీప్ సింగ్ బావా 4,137 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు.నలగఢ్‌లో బీజేపీ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి హర్దీప్ సింగ్ 4,137 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఇక హమీర్‌పూర్‌లో కాంగ్రెస్ పుష్పిందర్‌పై 1,545 ఓట్ల స్వల్ప మెజారిటీతో ముందంజలో ఉన్నారు బీజేపీ ఆశిశ్ శర్మ.బిహార్‌లోని రూపౌలి స్థానంలో బీజేపీ మిత్రపక్షం జనతాదళ్ (యునైటెడ్) ఆధిక్యంలో ఉంది.మార్చ్‌లో జనతాదళ్ (యునైటెడ్)కు రాజీనామా చేసి రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ)లో చేరిన బీమా భారతి పార్లమెంట్? సీటు నుంచి లోక్ సభకు పోటీ చేశారు. అయితే ఆమె స్వతంత్ర అభ్యర్థి రాజేష్ రంజన్ చేతిలో ఓడిపోయారు.2019, 2014 ఎన్నికల్లో వరుసగా 303, 282 స్థానాల్లో విజయం సాధించి సొంతంగా మెజారిటీ సాధించింది బీజేపీ. కానీ 2024 ఎన్నికల్ల 240 స్థానాలు గెలుచుకుని, 272 మెజారిటీ మార్కుకు దిగువకు పడిపోవడం, ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయే కూటమిలోని మిత్రపక్షాల మద్దతు అవసరం కావడంతో ఈ ఉప ఎన్నికలు బీజేపీకి ముఖ్యమైన పరీక్షగా భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్, బీహార్‌లలో వరుసగా 16, 12 స్థానాలను గెలుచుకున్న ప్రధాన మిత్రపక్షాలైన నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ (టీడీపీ), నితీష్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) మద్దతుతో, ఇతర సంకీర్ణ భాగస్వామ్య పక్షాల మద్దతుతో ఎన్డీఏ మెజారిటీ మార్కును దాటిన విషయం తెలిసిందే.

### రోజు రోజుకు సీఎం రేవంత్ రెడ్డి దూకుడు ..!!

# వ్యూహం ఇదేనా..?

మొదటి పేజి తరువాయి

గ్రేటర్ లో మాత్రం కారు హవ నడిచింది. దీంతో గ్రేటర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పై ఫోకస్ చేసాడు రేవంత్. వరుస పెట్టి ఆఫర్లు ప్రకటిస్తూ వారిని పార్టీలోకి చేర్చుకుంటున్నాడు. ఇప్పటికే దానం నాగేందర్,ప్రకాష్ గౌడ్,అరికపూడి గాంధీ వంటి వారు చేరగా ..మరికొంతమంది గ్రేటర్ ఎమ్మెల్యేలు చేరేందుకు ముహుర్తాలు ఫిక్స్ చేసుకున్నారని అంటున్నారు. ఇలా గ్రేటర్ ఎమ్మెల్యేల పై సీఎం రేవంత్ ఫోకస్ చేయడం వెనుక భారీ వ్యూహం ఉందని అంటున్నారు.2026లో రాష్ట్రంలో ఉన్న అసెంబ్లీ స్థానాల పునర్విభజన జరగబోతుంది. జనాభా ప్రాతిపాదికన ఇవి జరగనుండగా మెజారిటీ సీట్లు కొత్తగా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలోనే రాబోతున్నాయట. ప్రస్తుతం 24 సీట్లు గ్రేటర్ పరిధిలో ఉంటే వాటి సంఖ్య 54కు చేరనుందని, భవిష్యత్ లో గ్రేటర్ హైదరాబాద్ లో ఎక్కువ సీట్లు వచ్చిన వారే అధికారాన్ని చేపడతారని అంచనాకు సీఎం రేవంత్ వచ్చారట. అందుకే గ్రేటర్ పై ఎక్కువ ఫోకస్ చేసి మూసీ సుందరీకరణ, ఓఆర్ఆర్ లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను గ్రేటర్ కిందకు తీసుకరావటం వంటి కీలకమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వరుస బిఆర్ఎస్ నేతలు చేరడం తో స్థానిక కాంగ్రెస్ నేతలు కాస్త ఆగ్రహంతో ఉన్నప్పటికీ వారికీ కూడా రేవంత్ హామీ ఇస్తున్నాడట. మీ సీటుకు ఢోకా ఉండదు అసెంబ్లీ స్థానాలు పెరుగుతున్నాయి. కలిసి పనిచేసుకోండి మళ్లీ అవకాశం వస్తుందని పాత ఇంచార్జులకు చెపుతున్నాడట. మొత్తం రేవంత్ పక్క ప్లాన్ తో ముందుకు వెళు తున్నారని అంత మాట్లాడుకుంటున్నారు. మరి వీరి చేరిక వల్ల కాంగ్రెస్ కు ఎంత ఉపయోగం ఉంటుందో చూడాలి.

# ప్రియాంకకు...కాంగ్రెస్ పగ్గాలు ?


మొదటి పేజి తరువాయి

ఇప్పటి వరకూ ఆమె ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొన్నది అంతంత మాత్రమే.అయితే ఈ సారి మాత్రం ఆమె రాహుల్ గాంధీ ఖాళీ చేసిన వాయనాడ్ నియోజకవర్గం నుంచి లోక్ సభకు పోటీ చేస్తున్నారు. కేరళలోని వాయనాడ్ నుంచి ఆమె అభ్యర్థిత్వం ఖరారు కాగానే ఒక్క సారిగా కాంగ్రెస్ పార్టీలో ఆమె ప్రాధాన్యత పెరిగిపోయింది. మున్ముందు ప్రియాంకగాంధీయే ఇందిరాగాంధీ రాజకీయ వారసురాలిగా రాజకీయాలలో చక్రం తిప్పుతారన్న పార్టీ వర్గాలలో గ ట్టిగా వినిపిస్తున్నది. వాయనాడ్ నుంచి ఆమె ఎన్నికైన క్షణం నుంచీ రాజకీయాలలో పెనుమార్పులకు అవకాశం ఉంటుందని అంటున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సారథ్యం ఆమె చేతుల్లోకి తీసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెబుతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి ప్రియాంక కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థిగా ముందుకు వచ్చినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. కాగా సామాన్య జనంలో కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వరుసగా మూడు పరాజయాల తరువాత రాహుల్ గాంధీలో ఎంత పరిణితి కనిపిస్తున్నప్పటికీ పార్టీ మొత్తం ఆయన నాయకత్వాన్ని సంపూర్ణంగా అంగీకరించడం లేదు. అలాగే సంకీర్ణ యుగంలో కాంగ్రెస్ నేతృత్వంలో పని చేయడానికి సుముఖత వ్యక్తం చేస్తున్న పార్టీలు కూడా రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి భవిష్యత్ పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రియాంక గాంధీపైనా కాంగ్రెస్ భారీ ఆశలు పెట్టుకుంది.అయితే ఇప్పటి వరకూ ఆమె తన సోదరుడు రాహుల్ గాంధీ కోసమే తన ప్రచారం, తన రాజకీయం అని చెబుతూ వస్తున్నారు. అంటే ప్రియాంక గాంధీ కాంగ్రెస్ పార్టీలో లీడ్ రోల్ తీసుకోవాలంటే అందుకు ముందుగా రాహుల్ గాంధీ ప్రతిపాదించాల్సి ఉంటుందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అదే సమయంలో రాహుల్ గాంధీకి ప్రధాని అవ్వాలన్న కాంక్ష కంటే బీజేపీ దుష్టపాలన నుంచి దేశానికి విముక్తి కలిగించాలన్న లక్ష్యమే బలంగా ఉందని, ఆ కారణంతో నిజంగా కాంగ్రెస్ బలోపేతానికి ప్రింయాక గాంధీ లీడ్ రోల్ పోషించాలని ఆయన కన్విన్స్ అయితే క్షణం ఆలోచించకుండా వెనక్కు తగ్గి ప్రియాంకను ముందు పీఠిన నిలబెడతారని కాంగ్రెస్ వర్గాలు గట్టిగా నమ్ముతున్నాయి.

### ఆకాశం నుంచి కుప్పకూలనున్న

# 20 ఉపగ్రహాలు!

ఢిల్లీ: ప్రపంచ కుబేరుడైన ఎలాన్ మస్క్ కు చెందిన సొంత సంస్థ, ప్రైవేటు అంతరిక్ష కంపెనీ స్పేస్ ఎక్స్ తాజాగా చేపట్టిన ఫాల్కన్ 9 రాకెట్ ప్రయోగం విఫలమైంది. ఒకేసారి 20 ఉపగ్రహాలను భూ కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు స్పేస్ ఎక్స్ ఈ ప్రయోగం చేపట్టింది. కానీ సాంకేతక లోపం కారణంగా నిర్దేశిత కక్ష్యలో కాకుండా దానికన్నా తక్కువ కక్ష్యలోకి ఉపగ్రహాలు ప్రవేశించాయి. దీంతో అవి ఎందుకూ పనికిరాకుండా



పోయాయి. త్వరలోనే అవి భూమివైపు దూసుకొచ్చి కుప్పకూలనున్నాయి. ఈ విషయాన్ని స్పేస్ ఎక్స్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా ప్రకటించింది. 'గురువారం రాత్రి ప్రయోగం మొదలైన కాసేపటికి ఫాల్కన్ 9 రాకెట్ రెండో దశ ఇంజన్ రెండోసారి మండటం పూర్తిస్థాయిలో జరగలేదు. ఫలితంగా నిర్దేశిత కక్ష్యకన్నా తక్కువ ఎత్తులోనే అవి మోహరించాయి. మొత్తం 20 శాటిలైట్లకుగాను 10 శాటిలైట్లతో మా బృందం కాంటాక్ట్ కాగలిగింది. వాటి ఎత్తు పెంచేలా చేసేందుకు ప్రయత్నించింది. కానీ అధి సాధ్యపడలేదు. ఈ ఉపగ్రహాలన్నీ భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించి పూర్తిగా నశిస్తాయి. వాటి వల్ల ప్రస్తుతం కక్ష్యలో తిరిగే ఇతర ఉపగ్రహాలకు లేదా మనుషులకు ఎలాంటి ముప్పు లేదు' అంటూ వేర్వేరు పోస్ట్ లలో స్పేస్ ఎక్స్ తెలిపింది. అంతకుముందు ఎలాన్ మస్క్ సైతం దీనిపై 'ఎక్స్'లో స్పందించారు. శాటిలైట్లలోని సాఫ్ట్ వేర్ ను అప్ డేట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కానీ ఇదేమీ 'స్టార్ ట్రెక్' ఎపిసోడ్ కానందున ఈ ప్రయత్నం సఫలమయ్యే అవకాశం లేదని భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

### రాచకొండ ప్రాంతంలో మరో ఫిల్మ్ సిటీ..

### బాలీవుడ్ నటులు ఇక్కడికి వచ్చేలా చేస్తా

హైదరాబాద్: రాచకొండ ప్రాంతంలో మరో ఫిల్మ్ సిటీ వస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్ లో మరో కొత్త నగరం నిర్మిస్తానని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. న్యూయార్క్ నగరంతో పోటీ పడేలా హైదరాబాద్లో మరో కొత్త నగరం నిర్మిస్తానని వెల్లడించారు రేవంత్ రెడ్డి. సైబరాబాద్ తరహాలో హైదరాబాద్ లో మరో కొత్త నగరాన్ని నిర్మిస్తానని తెలిపారు. న్యూయార్క్ నగరంతో పోటీ పడేలా మహేశ్వరంలో ఒక అద్భుతమైన నగరాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. రాచకొండ ప్రాంతంలో మరో ఫిల్మ్ సిటీని కూడా అందుబాటులోకి తెస్తానని వెల్లడించారు. బాలీవుడ్ నటులు కూడా ఇక్కడకు వచ్చి షూటింగులు చేసేలా ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. హైదరాబాద్ లో ఆర్ఆర్ఆర్ వస్తే.. నగరమంతా ఇంకా అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తాజాగా కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. రియల్ ఎస్టేట్ పెరగడం వల్ల తాటి వనాలు తగ్గుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. వన మహెూత్సవంలో భాగంగా తాటి చెట్ల పెంపకాన్ని పరిశీలిస్తామన్నారు. రోడ్ల పక్కన వీటిని నాటాలనే నిబంధన విధిస్తామని పేర్కొన్నారు.

# పూరీ ఆలయంలోని రహస్య గదిని తెరిచిన ఒడిశా ప్రభుత్వం

ఢిల్లీ: దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన పూరీ జగన్నాథ ఆలయంలో రహస్య గది (రత్న భాండాగారం) తెరుచుకుంది. ఒడిశా ప్రభుత్వం నేడు ఈ రహస్య గదిని తెరిచింది. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ ఓ ప్రకటనలో తెలిపారు. జస్టిస్ బిశ్వనాథ్ రథ్ నేతృత్వంలోని 16 మంది సభ్యుల కమిటీ ఈ రత్న భాండాగారంలోని సంపదను లెక్కించనుంది. 46 ఏళ్ల తర్వాత పూరీ జగన్నాథ ఆలయంలో రహస్య గది తలుపులు తెరుచుకోవడం, నిధి లెక్కింపుపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. గతంలో కేరళలోని అనంత పద్మనాభ స్వామి ఆలయంలో నిధిపై ఇదే రీతిలో ఉత్కంఠ నెలకొనడం తెలిసిందే. కాగా, పూరీ ఆలయంలో జగన్నాథుడి సేవలకు అంతరాయం కలగకుండా, ఈ రహస్య గదిని తెరిచారు. చివరిసారిగా 1978లో ఈ రత్న భాండాగారాన్ని తెరిచారు. అప్పట్లో 70 రోజుల పాటు అందులోని సంపదను లెక్కించారు.

## అలాంటి చదువులతో స్కోరు పెరిగినా.. స్కిల్స్ రావు

మొదటి పేజి తరువాయి



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బట్టీ పట్టడం ద్వారా విద్యార్థుల స్కోరు పెరిగినా వారిలో నైపుణ్యాలు అభివృద్ధి చెందవన్నారు. నూతన విద్యా విధానం కింద ఏర్పాటు చేసిన పీఎం ఎక్సలెన్స్‌లతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. "సాధారణంగా ముంబయిని దేశ ఆర్థిక రాజధానిగా చెబుతుంటాం. అదే మాదిరిగా మధ్యప్రదేశ్‌కు ఇండౌర్ వాణిజ్య రాజధాని మాత్రమే కాదు.. ఇప్పుడు ఇదొక ఎడ్యుకేషన్ హబ్‌గా అవతరించడం సంతోషంగా ఉంది. నూతన విద్యా విధానం పరిమాణం కన్నా నాణ్యతపై ప్రధానంగా దృష్టిపెట్టింది. మధ్యప్రదేశ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకొంటున్నా. ఇండౌర్ నగరం ఇప్పటివరకు పరిశుభ్రత, రుచులు, సుపరిపాలన, సహకారం, భాగస్వామ్యానికి ప్రసిద్ధి. ఇక నుంచి చెట్ల పెంపకానికి ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇండౌర్ స్మార్ట్‌సిటీ, మెట్రో సిటీ, క్లీన్ సిటీ, మోడర్న్ సిటీగా అందరికీ తెలుసు.. కానీ ఇకపై గ్రీన్ సిటీ కూడా. భారీగా మొక్కలు పెంచడం ద్వారా మధ్యప్రదేశ్ యావత్ భారత దేశానికి ఆక్సిజన్ అందించే పని చేస్తోంది" అని అమిత్ షా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, ఉన్నత విద్యాశాఖ మంత్రి ఇందర్ సింగ్ పర్మార్, తదితరులు పాల్గొన్నారు. దాదాపు రూ.450 కోట్ల వ్యయంతో పలు కళాశాలలను పీఎం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా ఈ కళాశాలల్లో నూతన విద్యావిధానానికి అనుగుణంగా అన్ని కోర్సులూ అందించనున్నారు. ఉపాధి ఆధారితంగా విద్యనందించనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఏముంది నా దగ్గర ఇవ్వడానికి?

## కాంగ్రెస్ లో చేరికలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన



చేరుతున్నారని వివరించారు. "మా ప్రభుత్వం మూడు నెలలు కూడా ఉండదన్నారు. ఓడిన వాళ్లను, ఇంట్లో పడుకున్న వాళ్లను, ఫాంహౌస్ లో ఉంటున్న వాళ్లను అడుగుతున్నా... ఈ అవుటర్ రింగ్ రోడ్డు మీ తాత తెచ్చాడా? ఈ అంతర్జాతీయ ఎయిర్ పోర్టు మీ ముత్తాత కట్టాడా? హైదరాబాదులో ఉన్న ఐటీ పరిశ్రమలను, ఫార్మా పరిశ్రమలను మా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చింది. అవి తెచ్చినందువల్లే హైదరాబాద్ ఇవాళ మహానగరంగా మారింది. హైదరాబాద్ నగరానికి మీరేం తెచ్చారని ఇప్పుడు అడుగుతున్నా. మీరేం తెచ్చారంటే... గంజాయి తెచ్చి ఉంటారు, డ్రగ్స్ తెచ్చి ఉంటారు. హైదరాబాద్ ను ఇంకా అభివృద్ధి చేసి విశ్వనగరంగా మార్చేందుకు మేం ప్రణాళికలు రూపొందిస్తుంటే... పొద్దున లేస్తే కాళ్లలో కట్టెలు పెట్టే మాటలే. అయిపోయింది అయిపోయింది... కూలిపోయింది కూలిపోయింది అన్నారు. ఆ మాటలు అన్నవాళ్లు ఇప్పుడెక్కడున్నారు? మేం చేస్తున్న అభివృద్ధిని చూసి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారు. ఎగ్గె మల్లేశం వంటి వాళ్లు రిజర్వ్ బ్యాంక్ కే పైసలు ఇవ్వగలవాళ్లు. వాళ్లకు ఇవ్వడానికి నా వద్ద ఏముంది... నా అంగీ అమ్మినా, లాగు అమ్మినా ఏం రాదు... నేను ఏమిస్తాను వాళ్లకు? మా ఆలోచన విధానం నచ్చి వాళ్లు పార్టీలోకి వస్తున్నారు. అచ్చోసిన ఆంబోతుల్లా, ఊళ్లలో మైసమ్మకు విడిచిపెట్టిన పోతుల్లా తిరుగుతూ... ప్రభుత్వాన్ని పడగొడతాం, పడగొడతాం అంటున్నారు. మీరు పడగొడతాం అంటే... మేం నిలబడెతాం అంటూ ఆ ఎమ్మెల్యేలు ముందుకొచ్చారు" అంటూ రేవంత్ రెడ్డి వివరించారు.

# ఎల్బీనగర్-హయత్ నగర్ వరకు త్వరలోనే మెట్రో రైలు

హైదరాబాద్: హైదరాబాద్ లో ఆర్ఆర్ఆర్ వస్తే.. నగరమంతా ఇంకా అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తాజాగా కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. రియల్ ఎస్టేట్ పెరగడం వల్ల తాటి వనాలు తగ్గుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

వన మహెూత్సవంలో భాగంగా తాటి చెట్ల పెంపకాన్ని పరిశీలిస్తామన్నారు. రోడ్ల పక్కన వీటిని నాటాలనే నిబంధన విధిస్తామని పేర్కొన్నారు. "పేదలకు కూడా కార్పొరేట్ విద్య, వైద్యం అందాలని కాంగ్రెస్ ఆలోచించింది. అందుకే ఫీజు రీయింబర్స్మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు తెచ్చాం. కాంగ్రెస్ చేపట్టిన శంషాబాద్ ఎయిర్పోర్టు, ఓఆర్ఆర్ వల్ల రంగారెడ్డి జిల్లా భూముల విలువ పెరిగింది. నగర శివారు ప్రాంతం అయిన ఎల్బీనగర్-హయతనగర్ వరకు త్వరలోనే మెట్రో రైలు కూడా వస్తుంది" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కాటమయ్య రక్షణ కవచం పనితీరును బుర్రా వెంకటేశం.. సీఎం కు వివరించారు.

#### రేవంత్ రెడ్డి మనసంతా ఎల్లో: ఆకర్షించిన పసుపు టీషర్ట్: ఆరా తీసిన సీఎం

కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమలులోకి తీసుకొచ్చింది. కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కే సమయంలో గీత కార్మికులు వినియోగించే మోకులను మరింత సురక్షితంగా డిజైన్ చేసింది. కాటమయ్య రక్షా కవచం పథకం కింద వాటిని అందజేసింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



లాంఛనంగా ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడలో స్వయంగా ఈ మోకులను గీత కార్మికులకు.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి గీత కార్మికులకు పంపిణీ చేశారు. ఈ మోకులను ఆధారంగా చేసుకుని ముఖ్యమంత్రి, మంత్రుల సమక్షంలో గీత కార్మికులు చెట్లు ఎక్కారు. ఈ సమయంలో వారితో ముచ్చట పెట్టుకున్నారు రేవంత్ రెడ్డి. వారి సాధక బాధకాల గురించి ఆరా తీశారు. కుటుంబ ఆదాయ వివరాల గురించి ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి ఎంత వరకు సంక్షేమ పథకాలు అందుతున్నాయనే విషయాన్ని వారినే అడిగి తెలుసుకున్నారు. కల్లులో నీళ్ల కలిపితే బయటి వాళ్లకు తెలుస్తుందా? అంటూ నవ్వుతూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా పసుపు పచ్చ టీషర్ట్ వేసుకున్న లక్ష్మయ్య అనే ఓ గీత కార్మికుడు రేవంత్ రెడ్డిని ఆకర్షించారు. లక్ష్మయ్య వివరాలను అడిగి మరీ తెలుసుకున్నారాయన. పసుపు పచ్చ టీషర్ట్ బాగుందంటూ కితాబిచ్చారు. ఏం గౌడ్ సాబ్.. ఆ ఎల్లో టీ షర్ట్ వేసుకున్నాయన పేరు ఏం పేరు? అని అడిగారు. ఎల్లో టీషర్ట్ వేసుకున్నాయన.. గుచ్చి మరీ అడిగారు. గౌడ్ సాబ్ నీ టీషర్ట్ బాగుంది.. అంటూ కితాబిచ్చారు రేవంత్. ఈ లోగా మరో గీత కార్మికుడు.. ఆయన పేరు లక్ష్మయ్య అని తెలిపారు. లక్ష్మయ్యనా. మంచి మంచి లక్ష్మయ్య. సంతోషం.. అని బదులిచ్చారు రేవంత్. దీనికి సంబంధించిన ఓ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాంగ్రెస్‌లో చేరకముందు రేవంత్ రెడ్డి సుదీర్ఘకాలం పాటు తెలుగుదేశం పార్టీలో పని చేసిన విషయం తెలిసిందే. టీడీపీ తరఫున శాసన మండలికి ఎన్నికయ్యారు. 2009, 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. 2017లో పార్టీ ఫిరాయించారు. కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు.

# 48 ఎక్స్ ప్రెస్ రైళ్లలో 96 కొత్త జనరల్ బోగీలు

మొదటి పేజి తరువాయి

– తాంబరం ఎక్స్‌ప్రెస్,6. 22504/22503 దిబ్రూఘర్- కన్యాకుమారి వివేక్ ఎక్స్‌ప్రెస్,7. 15634/15633 గౌహతి-బికనీర్ ఎక్స్‌ప్రెస్,8. 15631/15632 గౌహతి-బార్మర్ ఎక్స్‌ప్రెస్,9. 15630/15629 సిల్‌ఘాట్ టౌన్-తాంబరం నాగావ్ ఎక్స్‌ప్రెస్,10. 15647/15648 గౌహతి-లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్,11. 15651/15652 గౌహతి-జమ్ము తావి ఎక్స్‌ప్రెస్,12. 15653/15654 గౌహతి-జమ్ము తావి ఎక్స్‌ప్రెస్,13. 15636/15635 గౌహతి-ఓఖా ఎక్స్‌ప్రెస్,14. 12510/12509 గౌహతి-బెంగళూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,15. 15909/15910 దిబ్రూగఢ్-లాల్‌గఢ్ అవధ్ అస్సాం ఎక్స్‌ప్రెస్,16. 20415/20416 వారణాసి-ఇండోర్ సూపర్-ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,17. 20413/20414 కాశీ మహాకల్-వారణాసి ఇండోర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,18. 13351/13352 ధన్‌బాద్-అలప్పుజా ఎక్స్‌ప్రెస్,19. 14119/14120 కత్గోడం-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్,20. 12976/12975 జైపూర్-మైసూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,21. 17421/17422 తిరుపతి-కొల్లాం ఎక్స్‌ప్రెస్,22. 12253/12254 బెంగళూరు-భాగల్పూర్ ఎక్స్‌ప్రెస్,23. 16527/16528 యశ్వంత్‌పూర్-కన్నూర్ ఎక్స్‌ప్రెస్,24. 16209/16210 అజ్మీర్-మైసూర్ ఎక్స్‌ప్రెస్,25. 16236/16235 మైసూర్-టుటికోరిన్ ఎక్స్‌ప్రెస్,26. 16507/16508 జోధ్‌పూర్-బెంగళూరు ఎక్స్‌ప్రెస్,27. 20653/20654 కేఎస్ఆర్ బెంగళూరు సిటీ-బెలగావి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,28. 17311/17312 చెన్నై సెంట్రల్-హుబ్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,29. 12253/12254 బెంగళూరు-భాగల్పూర్ అంగ్ ఎక్స్‌ప్రెస్,30. 16559/16590 బెంగళూరు సిటీ-సాంగ్లీ రాణి చెన్నమ్మ ఎక్స్‌ప్రెస్,31. 09817/09818 కోట జంక్షన్-దానాపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,32. 19813/19814 కోటా-సిర్సా ఎక్స్‌ప్రెస్,33. 12972/12971 భావ్‌నగర్-బాంద్రా టెర్మినస్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,34. 19217/19218 వెరావల్ జంక్షన్ ముంబై-బాంద్రా వెరావల్ జంక్షన్ సౌరాష్ట్ర జనతా ఎక్స్‌ప్రెస్,35. 22956/22955 ముంబై బాంద్రా - భుజ్ కచ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,36. 20908/20907 భుజ్ దాదర్-సాయాజీ నగరి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,37. 11301/11302 ముంబై-బెంగళూరు ఉదయన్ ఎక్స్‌ప్రెస్,38. 12111/12112 ముంబై-అమరావతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,39. 12139/12140 ఛత్రపతి శివాజీ టెర్మినల్-నాగ్‌పూర్ సేవాగ్రామ్ ఎక్స్‌ప్రెస్40. 12709/12710 సికింద్రాబాద్-గూడూరు సింహపురి ఎక్స్‌ప్రెస్41. 12737/12738 కాకినాడ పోర్ట్-లింగంపల్లి గౌతమి ఎక్స్‌ప్రెస్42. 12755/12756 కాకినాడ పోర్ట్-భావనగర్ వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,43. 17205/17206 కాకినాడ పోర్టు-సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్,44. 12775/12776 కాకినాడ పోర్టు-లింగంపల్లి కోకనాడ ఎక్స్‌ప్రెస్,45. 12759/12760 హైదరాబాద్-తాంబరం చార్మినార్ ఎక్స్‌ప్రెస్,46. 17211/17212 మచిలీపట్నం-యశ్వంత్‌పూర్ కొండవీడు ఎక్స్‌ప్రెస్,47. 17215/17216 మచిలీపట్నం-ధర్మవరం మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్,48. 17221/17222 కాకినాడ పోర్ట్-లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్,నవంబర్ నుంచి జనరల్ క్లాస్ కోచ్‌లు అందుబాటులోకి వచ్చే రైలు,1. 20805/20806 విశాఖపట్నం- న్యూఢిల్లీ ఏపీ ఎక్స్‌ప్రెస్,2. 18517/18518 విశాఖపట్నం- కోర్బా ఎక్స్‌ప్రెస్,3. 17487/17488 విశాఖపట్నం- కడప తిరుమల ఎక్స్‌ప్రెస్,4. 12803/12804 విశాఖపట్నం- హజారత్ నిజాముద్దీన్ స్వర్ణజయంతి ఎక్స్‌ప్రెస్,5. 12807/12808 విశాఖపట్నం- హజారత్ నిజాముద్దీన్ సమతా ఎక్స్‌ప్రెస్,6. 22847/22848 విశాఖపట్నం-ఎల్‌టీటీ వయా రాయగడ ఎక్స్‌ప్రెస్,7. 22874/22873 విశాఖపట్నం-దిఘా ఎక్స్‌ప్రెస్,8. 18519/18520 విశాఖపట్నం-ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్,9. 18463/18464 భువనేశ్వర్- కేఎస్ఆర్ బెంగళూరు ప్రశాంతి ఎక్స్‌ప్రెస్,10. 22882/22881 భువనేశ్వర్-పూణె ఎక్స్‌ప్రెస్,11. 22871/22872 భువనేశ్వర్- తిరుపతి ఎక్స్‌ప్రెస్,12. 22879/22880 భువనేశ్వర్- తిరుపతి ఎక్స్‌ప్రెస్,13. 12830/ 12829 భువనేశ్వర్-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్,14. 12845/12846 భువనేశ్వర్- ఎస్ఎంవీ బెంగళూరు ఎక్స్‌ప్రెస్,15. 12898/ 12897 భువనేశ్వర్- పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్,16. 20896/20895 భువనేశ్వర్- రామేశ్వరం ఎక్స్‌ప్రెస్,17. 22859/22860 పూరి- ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ఎనాలుగు రైళ్ల ప్రయాణ, చేరే వేళల్లో మార్పులు:నాలుగు రైళ్ల ప్రయాణ సమయాలు, చేరే వేళల్లో మార్పులు చేసింది దక్షిణ మధ్య రైల్వే. అక్టోబర్ 18 నుంచి సింహపురి, పద్మావతి, నారాయణాద్రి, నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్‌లు వేళలు మారనున్నాయి. సికింద్రాబాద్-గూడూరు సింహపురి ఎక్స్‌ప్రెస్ (12710) రైలు సికింద్రాబాద్‌లో రాత్రి 11.05 గంటలకు బదులు రాత్రి 10.05 గంటలకు బయలుదేరుతుంది. మరుసటి రోజు ఉదయం 8.55కి గూడూరు చేరుకుంటుంది. ఈ రైలు తెల్లవారు జామున 3.35 గంటలకు చేరుకుంటుంది. సికింద్రాబాద్-తిరుపతి పద్మావతి ఎక్స్‌ప్రెస్ (12764) రైలు ప్రయాణ వేళలు గూడూరు రైల్వే స్టేషన్ నుంచి మారుతాయి. గూడురులో తెల్లవారు జామున 4.43 గంటలకు బదులుగా 4.19 గంటలకు చేరుకుంటుంది. తిరుపతి ఉదయం 6.55 గంటలకు చేరుకుంటుంది.

లింగంపల్లి-తిరుపతి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ (12734) రైలు సాయంత్రం 6.25కి బదులుగా సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరుతుంది. తిరుపతి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు బదులు, ఉదయం 5.50 గంటలకు చేరుకుంటుంది. ఏపీలోని నర్సాపూర్ నుంచి మహారాష్ట్రలోని నాగర్‌సోల్‌కి వెళ్లే నాగర్ సోల్ ఎక్స్‌ప్రెస్ (17231) రైలు రాత్రి 11.15 గంటలకు బదలు, రాత్రి 9.50 గంటలకు బయలుదేరుతుంది. ఉదయం 9.45 గంటలకు బదులు ఉదయం 7.30 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుంది.

# శ్రీవారి క్యూలైన్లలో అన్నదానం

మొదటి పేజి తరువాయి

తిరుమల:ఆపదమొక్కుల స్వామికి మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికి శ్రీవారి అన్న ప్రసాదం మహా అద్భుతం. తిరుమలేశుడి దర్శించుకునే సామాన్య భక్తుల నుంచి సంపన్నుడి దాకా తిరుమలలోని శ్రీ తరిగొండ వెంగమాంబ నిత్య అన్నదానసత్రంలో అన్న ప్రసాదం స్వీకరించడం భాగ్యంగా భావిస్తారు.అది దేశంలోనే అతి పెద్ద వంటశాల.2 వేల నుంచి ప్రారంభమై ఇప్పుడు ఏకంగా దాదాపు 2 లక్షల మంది భక్తులకు అన్న ప్రసాదం వండుతున్న వంటశాల. రోజూ సుమారు 12 టన్నుల బియ్యం, 6 టన్నుల కూరగాయలతో వంటలు చేస్తూ నిత్యం అన్న ప్రసాదాన్ని భక్తులకు అందిస్తున్న సత్రం.4 దశాబ్దాలుగా వెంకన్న భక్తులకు రుచిగా, సుచిగా అన్న ప్రసాదం అందిస్తున్న వంటశాల అడ్వాన్స్ టెక్నాలజీ కిచెన్‌గా మారబోతుంది. ఈ నేపథ్యంలోనే నిత్య అన్నదానం కోసం ప్రతి నెల దాదాపు రూ105 కోట్లు ఖర్చు చేస్తోంది. సామాన్య భక్తుల నుంచి సంపన్న భక్తుల వరకు సాక్షాత్తు శ్రీవారి దివ్య ప్రసాదంగా అన్నదానం కొనసాగుతోంది. రాష్ట్రంలో కొలువైన కూటమి ప్రభుత్వం తిరుమలపై దృష్టి పెట్టడంతో అన్నదానంపై టీటీడీ కూడా స్పెషల్ ఫోకస్ చేసింది. క్వాలిటీ, సర్వీస్, మోడ్రన్ అడ్వాన్స్ టెక్నాలజీతో కిచెన్‌ను అందుబాటులో తెచ్చేందుకు ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగానే సౌత్ ఇండియన్ చెఫ్ అసోసియేషన్‌తో భేటీ అయిన టిటిడి ఈవో సమూల మార్పుల కోసం ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం రోజూ దాదాపు లక్షల మంది భక్తులకు అందుబాటులో ఉన్న రూ. 2 వేల కోట్ల డిపాజిట్ సొమ్ముతో నిత్య అన్నదానం నిర్వహిస్తోంది.నిత్య అన్నదానం ట్రస్ట్ కు విరాళాలుగా భక్తులు ఇస్తున్న డిపాజిట్ సొమ్ముతో అన్నదానం నిరంతరాయంగా కొనసాగిస్తోంది. తిరుమలలో రెండస్తుల శ్రీ తరిగొండ వెంగమాంబ నిత్య అన్నదాన సత్రంలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు భక్తులకు అన్నప్రసాదాన్ని అందిస్తోంది. 4 హాల్స్ ఉన్న అన్నదాన సత్రంలో ఒక్కో హాల్లో 1000 మంది భక్తులు కూర్చుని భోజనం చేసేలా టీటీడీ వసతి కల్పించింది. అలాగే శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు, కంపార్ట్మెంటులో ఉండే భక్తులకు, నారాయణగిరి షెడ్స్‌లో ఉండే భక్తులకు టిటిడి అన్నప్రసాదాన్ని తరిగొండ వెంగమాంబ నిత్య అన్నదాన సత్రం నుంచే సరఫరా అవుతుంది.

గత 40 ఏళ్లుగా టీటీడీ నిత్య అన్నదానం ఒక మహా యజ్ఞంలా నిర్వహిస్తోంది.కొండకు వచ్చే భక్తులు అన్న ప్రసాదాన్ని మహా ప్రసాదంగా భావిస్తుండడంతో నిరాటంకంగా అన్న ప్రసాదాన్ని టీటీడీ భక్తులకు అందిస్తోంది. భక్తులు సమర్పించే నిధుల్ని భక్తులకే ఖర్చు పెట్టే ఉద్దేశంతో టిటిడి అన్నదానం నిర్వహిస్తోంది. ఈ అన్న ప్రసాదం వితరణను టిటిడి 1985 ఏప్రిల్ 6 న అప్పటి సీఎం ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రారంభించింది. బెంగళూరుకు చెందిన ఒక భక్తుడు ఇచ్చిన రూ.5 లక్షల మొదటి విరాళంతో అన్నదానం ప్రారంభమైంది. మొదటి రెండేళ్లు రోజుకు 2000 మందికి మాత్రమే పులిహోర వితరణ చేసిన టిటిడి 1987 తరువాత భోజన సౌకర్యాన్ని అందుబాటులో తెచ్చింది. విరాళాల సంఖ్య పెరగడంతో 2013 ఏప్రిల్ 1 నుంచి అన్న ప్రసాద పథకంగా టీటీడీ ప్రారంభించింది.2015 లో ఆ ఒక్క ఏడాదిలోనే రూ 100 కోట్లు విరాళాలు రాగా 40 ఏళ్లుగా నిత్య అన్నదానాన్ని టిటిడి నిరంతరాయంగా కొనసాగిస్తోంది. అయితే గత కొన్ని రోజులుగా నిత్య అన్నదానం నిర్వహణ బాగాలేదని భక్తుల నుంచి వస్తున్న ఆరోపణలపై టీటీడీ దృష్టి సారించింది. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా నిత్య అన్నదానం మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే టిటిడి ఈవో శ్యామల రావు దక్షిణ భారతదేశ చెఫ్స్ అసోసియేషన్‌తో భేటీ అయ్యారు. తిరుమలలోని గోకులం కార్యాలయంలో ప్రఖ్యాత చెఫ్‌లు, టిటిడి అధికారులతో సమావేశం నిర్వహించిన ఈవో.. తిరుమల తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాదాల తయారీ కేంద్రం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని భావించారు.

రుచికరంగా పరిశుభ్రమైన ఆహారాన్ని భక్తులకు అందించేలా పలు సూచనలు చేసిన నిపుణుల సలహాలను పరిగణలోకి తీసుకున్నారు. చెఫ్ నిపుణుల నుంచి సూచనలు, సలహాలను తీసుకున్న టిటిడి పలు అంశాలను పరిశీలిస్తోంది. సిబ్బందికి శిక్షణ, వృత్తి నైపుణ్యం, ల్యాబ్ ఏర్పాటు, పరికరాల యాంత్రీకరణ, మూడు నెలలకు ఒకసారి ఫుడ్ అనలిస్ట్ సూచనలు తీసుకోవాలని ఆలోచిస్తోంది. పక్కా ప్రణాళికను రూపొందించి మరోసారి సమావేశం కానున్నారు టిటిడి ఈవో శ్యామల రావు. అన్నదాన సత్రంలో సిబ్బంది కొరత ఉందని.. అన్నదాన సత్రాన్ని ఆధునీకరణ చేసి ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీని వాడుకోవాల్సి ఉందన్నారు.బియ్యం సరిగా ఉడకడం లేదని భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. వాటిని నియంత్రించి మంచి నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్నదాన సత్రంలో ఉన్న పరికరాలు పాతబడ్డాయన్న ఈవో.. భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో బియ్యం ఉడికించాలంటే పెద్ద పరికరాలు అవసరం ఉందన్న అభిప్రాయానికి వచ్చారు. ఈ మేరకు అవసరమైన అత్యాధునిక పరికరాలను మార్పు చేయాలని టిటిడి ఈవో శ్యామలరావు భావిస్తున్నారు.

## వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ శ్రీకారం ఈనెల 17న



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా బండారు శ్రీనివాస్ గౌడ్ ఈనెల 17న ప్రమాణస్వీకారం చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి, కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం ఎంతో రాజకీయ అనుభవం కలిగిన బి, శ్రీనివాస్ గౌడ్ గతంలో వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్ గా మూడు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించి వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడంలో ఆయనకు పెట్టిన పేరుగా ఉంది, అంతేకాక మున్సిపల్ వైస్ చైర్మన్ గా కూడా పనిచేసిన శ్రీనివాస్ గౌడ్ ఆ తర్వాత వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కూడా పనిచేశారు, తిరిగి రెండోసారి వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఈ నెల 17న వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి, ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లురవి, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, తోపాటు దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, తోపాటు జిల్లాలోని మరికొంతమంది శాసనసభ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు, ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు,

## వనపర్తి లో ఘనంగా మల్లురవి జన్మదిన వేడుకలు!!





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ గారి , ఆధ్వర్యంలో డాక్టర్ మల్లు రవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, వనపర్తి పట్టణంలోని వల్లబ్ నగర్ వృద్ధాశ్రమంలో ఈరోజు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వృద్ధాశ్రంలో కేకు కట్ చేసి వృద్ధులకు కేకు తినిపించి పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు , వనపర్తి నియోజకవర్గం తరఫునుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగవరం ఉమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, షఫీ కైరున్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ లతీఫ్, గట్టు చిరంజీవి, నాగవరం నరేష్, తైలం హరీష్, అనిల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కలిసి శ్రమిద్దాం ప్రగతిని సాధిద్దాం



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి , నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి జన్మదిన సందర్భంగా ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హైదరాబాదులోని ఎంపీ నివాసంలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి శ్రమించి ప్రగతిని సాధిస్తామని పేర్కొన్నారు,

## చాకలి ఐలమ్మ విగ్రహానికి విరాళం అందజేసిన ప్రముఖ సంఘ సేవకులు

### తాజా మాజీ శివంపేట్ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్(గౌతమ్ న్యూస్): శివంపేట్ మండలంలోని కొత్తపేట గ్రామంలో ప్రముఖ సంఘ సేవకుడు శివంపేట్ తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి చాకలి ఐలమ్మ విగ్రహానికి 20000 వేల రూపాయలు విరాళం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ చాకలి ప్రభుదాస్ అధ్యక్షుడు చాకలి నర్సింలు ఉపాధ్యక్షులు చాకలి మురళి దాస్ కార్యదర్శి చాకలి మల్లేష్ చాకలి సాదుల్ తదితరులు పాల్గొన్నారు

## ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థిక సహాయం



మల్లాపూర్ (గౌతమ్ న్యూస్): మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన అచ్చ ప్రనుషా గత మూడు సంవత్సరాల కింద ఎంబిబిఎస్ సీటు పోంది ఆర్థికంగా వెనుకబడడంతో ఎవరైనా దాతల సహకారం కోరడంతో అ సమయంలో బిజెపి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ బద్దం గంగాధర్ రెడ్డి గారి దృష్టికి తిసుకేల్లడంతో వారు చదువు పూర్తి అయ్యే వరకు ఆర్థిక సహకరం అందించాడనికి ముందుకు వచ్చారు.. అప్పటి నుండి గత మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం 30.000 అందించడంతో పాటు ఈ సంవత్సరం 30.000 చెక్కును సైతం ఈ రోజు బిజెపి మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ గారి చేతులమీదుగా వారికి అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండలం బిజెపి ఉపాధ్యక్షులు లవంగ శివ, చిట్టాపూర్ గ్రామ శాఖ శక్తి కేంద్ర ఇంచార్జ్ దండుగుల అంజిరాజ్, బూత్ అధ్యక్షులు గుజ్జెరి విజయ్ కుమార్, బిజెపి నాయకులు ఇట్టేడి శేకర్ రెడ్డి,పాశం దిలీప్, పోచంపల్లి రామకృష్ణ, గడప శశికుమార్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు..

### శివంపేట పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు

## అందజేసిన ప్రముఖ సంఘ సేవకులు

### తాజా మాజీ శివంపేట్ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా





నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట మండల కేంద్రంలోని పారిశుద్ధ్య కార్మికులకు గత 4 నెలల నుండి జీతాలు రాక ఇబ్బంది పడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు, ప్రముఖ సంఘ సేవకులు,మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యులు, శివంపేట మండలం జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, తన సొంత నిధులనుండి,నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేశారు, జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి,పారిశుద్ధ్య కార్మికులకు,త్వరలో జీతాలు అందజేయాలని అన్నారు పారిశుద్ధ్య కార్మికులు జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో,తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముతగల లక్ష్మీ నరసయ్య, మాజీ వార్డ్ సభ్యులు, వంజరి కొండల్,పోచ గౌడ్,ముయ్యడి సింహం, కమలయ్య గారి లక్ష్మీనారాయణ కొవ్వూరి వెంకటేష్, బిజిలిపురం కృష్ణ సీనియర్ నాయకులు రామ గౌడ్, వర గంటి రమేష్,ఖదీర్ త్రినేష్ గౌడ్,బలరాం,పంబాల సందీప్, జోగిని నవీన్,వజ్జే శామ్,కమలయ్య గారి శ్రీకాంత్,రాజపేట శ్రీకాంత్,పీఎంజి యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పస్కాకు పాదయాత్రగా వెళ్లిన క్రైస్తవులు



కొండాపూర్(గౌతమ్ న్యూస్): మండలంలోని మల్కాపూర్ గ్రామంలో ఆదివారం సెయింట్ పాల్ సిఎస్ఐ చర్చి సంఘస్తులు పస్కా పండుగను ఘనంగా నిర్వహించారు. సంఘమంతా కలిసి ఏసుక్రీస్తు పాటలు పాడుతూ పాదయాత్రగా ఊరేగింపుగా చెఱువు వద్దకు వెళ్ళి ప్రార్థనలు చేసి, తిరిగి ఊరేగింపుగా వచ్చి సిలువ దగ్గర ఆరాధన చేశారు. ఈ వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని దేవునికి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి గురువులు రెవరెండ్ ప్రెజిపిటర్ ఇన్చార్జి జాన్ పీటర్ గురువులు దేవుని వాక్యాన్ని బోధించారు. ప్రార్థనల అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి, సంతోషంతో మహిళలు పాటలు పాడుతూ, ఆటలాడారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఘనంగా జరిగిన జై భీమ్ సోల్జర్ వారి ఆధ్వర్యంలో

## ప్రజాస్వామ్యవాదుల సమ్మేళ కార్యక్రమం





మెట్పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణం లోని నరేంద్ర రెడ్డి గార్డెన్ లో ఈరోజు జై భీమ్ సోల్జర్ వారి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యవాదుల సమ్మేళ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ఐక్య ప్రజాస్వామ్య వాదుల సమ్మేన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అద్దంకి దయాకర్ హాజరయ్యారు .ఈ సభ కార్యక్రమంలో అద్దంకి దయాకర్ మాట్లాడుతూ దేశంలో అన్ని పార్టీలకు అతీతంగా అందరూ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అంబేద్కర్ బడుగు బలహీన పేదరికంలో ఉన్న అన్ని వర్గాల కోసం యుద్ధంల పోరాడి వ్యక్తిగా చరిత్ర చెబుతున్నదని చాలామంది అంబేద్కర్ గారు ఒక ఎస్సి వర్గానికి చెందిన వ్యక్తిగా భావించారని ఇది నిజం కాదని ఇది బిసి మైనార్టీ ఎస్సీలకు అందరి వారిగా ఉన్నారని అలాగే అంబేద్కర్ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో త్యాగాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల నరేష్ రెంజర్ల రాజేష్ అద్దంకి నాగమణి పేట అశోక్ మేకల తుకారాం బత్తుల భరత్ అడ్వకేట్ శేఖర్ , నీరేటి శేఖర్ మహిళలు తదితరుల పాల్గొన్నారు

## డైరీలను సద్వినియోగ పర్చుకుని చక్కగా చదవాలి



నందిగామ (గౌతమ్ న్యూస్): మండల లో పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నాడు విద్యార్థులు హెూమ్ వర్క్ నమోదు చేసుకుని ప్రతీరోజు సక్రమంగా చేసుకుని రావాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులు సుమారు 70 డైరీలను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులందరూ డైరీలను సద్వినియోగ పర్చుకుని చక్కగా చదవాలని సూచించారు.


## ఆషాడ శుద్ధ పౌర్ణమి ఈనెల 21న గురుఫీఠంలో దత్తాత్రేయ స్తోత్రమాల ఆరాధన!!

### బగులాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు!!

### వికలాంగులు ,వృద్ధులకు ఆర్థిక సహకారాలు

### శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్

నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): ఈనెల 21న శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులో నభూతో నా భవిష్యతి అనే విధంగా నిర్మితమవుతూ రూపాంతరం చెందుతున్న శ్రీ గురుఫీఠంలో శ్రీ గురు పూర్ణిమ సందర్భంగా శ్రీ దత్తాత్రేయ గురు పరంపర స్తోత్రమాల ఆరాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని శ్రీ గురు పీఠం వ్యవస్థాపక చైర్మన్, ప్రముఖ హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గురుపౌర్ణిమ రోజున గురుపీఠంలో నిర్వహించే కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. గురు పౌర్ణమినా





శ్రీ భగలాముఖి అమ్మవారి శక్తిపీఠంలో గురుపూర్ణిమ హెూమం, అర్చన అమ్మవారికి పసుపుతో అభిషేకములు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత కీర్తిశేషులు పెద్దగోని జిన్నారం అంజమ్మ లింగయ్య గౌడ్ జ్ఞాపకార్థం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఆయన చెప్పారు. అనంతరం గూడూరు గ్రామంలోని శ్రీ గురుపీఠంలో ఉదయం 8 గంటలకు భగలాముఖి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో దత్తాత్రేయ సహిత షిరిడి సాయిబాబా అభిషేకం, అర్చన మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని శివకుమార్ గౌడ్ వివరించారు. పూజలు ముగిసిన తర్వాత గురు పీఠం ఆలయ ప్రాంగణంలో అనాథలు, వికలాంగులు, భగవ స్వరూపులకు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ నుంచి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ కరకములచే ఆర్థిక సహాయాలు అందించబడుతుందని శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# యువకులు, విద్యార్థులకు స్థానిక ఎన్నికలలో 30శాతం సీట్లు !!

### ప్రజల సమస్యల పరిష్కార కోసం ఉద్యమిద్దాం.!! మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పిలుపు

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): యువత ఒక లక్ష్యంతో పనిచేయాలి...లక్ష్యసాధన కోసం ఇష్టపడి కసితో పని చేయాలని కష్టపడ్డవారికి సముచిత స్థానం ఉంటుంది.నిరాశ నిస్పృహలు వీడి సమాజ సేవకు అంకితం కావాలని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు,. బి.ఆర్.ఎస్ యువత విద్యార్థి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం యువత విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యువ విద్యార్థి నాయకులు గౌరవ నిరంజన్ రెడ్డి రాబోవు తరాలకు చరిత్రలో నిలిచిపోయే శాశ్వత అభివృద్ధి పనులు చేశారని కానీ కాంగ్రెస్ అమలు కానీ హామీలు దుష్ప్రచారం చేసి అధికారంలోకి





వచ్చిందని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న యువ విద్యార్థి నాయకులు,కార్యకర్తలను ఆత్మీయంగా పలకరించి వారికి రాజకీయ భవిష్యత్తు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో యువత విద్యార్థి నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 30శాతం సీట్లు కేటాయించి వారిని బావితరం నాయకులుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. స్వార్థపరులు తమ వ్యక్తిగత ప్రయోజనాలకోసం పార్టీ వీడుతున్నారని వారికి ప్రజలు బుద్ధి చెబుతారని ఈ సమయములో పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. సి.ఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరితే సంక్షేమ పథకాలలో కోతతో తిరోగమన పరిపాలన కొనసాగిస్తున్నాడు అని బూతులు ఎవరు మాట్లాడినా బూతులతోనే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు యువతకు 2లక్షల ఉద్యోగాలు,నిరుద్యోగులకు భృతి విద్యార్థులకు పది పాసయితే 10వేలు డిగ్రీ చదువుకు 25వేలు విద్యార్థి భరోసా క్రింద 5లక్షల రూపాయల హామీ ఏమైందని ప్రశ్నించాలని,ప్రభుత్వ వైఫల్యాలు ఎప్పటికపుడు సోషల్ మీడియాలో ప్రజలకు వివరించాలని కోరారు. ప్రభుత్వం రైతు బంధు ఇవ్వలేకనే అభిప్రాయ సేకరణతో రైతులను నట్టేట ముంచాలని చూస్తుందని రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే గ్రామాలలో తిరిగే కాంగ్రెస్ పార్టీ ఎం.ఎల్. ఎ లను తులం బంగారం,మహిళకు 2500 ,కె.సి.ఆర్ కిట్టు,గ్యాస్ సబ్సిడీ, విద్యార్థినులకు స్కూటీలు ఏమైనివి అని నిలదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి ఒకే ఒక సంవత్సరం గడువు ఇచ్చి హామీల అమలు కోసం నిర్మాణాత్మక ఉద్యమాలు చేస్తామని అన్నారు. 14 సంవత్సరాలు ఉద్యమం చేసి శూన్యంలో సునామీ సృష్టించిన కె.సి.ఆర్ ఎంతోమంది యువకులను నాయకులుగా తయారు చేశారని ఇకపై పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను నాయకులగా తయారు చేస్తామని హామీఇచ్చారు. ప్రతి మండలములో యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి మెరికలాంటి నాయకులను తయారు చేస్తామని నిరంజన్ రెడ్డి అన్నారు. మాతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి మమ్మల్ని ప్రోత్సహించిన నిరంజన్ రెడ్డి నాయకత్వములో పని చేసి గులాబి జండా ఎగరేస్తామని యువకులు ఈ సందర్భంగా ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో యువత అధ్యక్షులు సూర్యవంశాం.గిరి, చిట్యాల. రాము,విద్యార్థి నాయకులు హేమంత్ ముదిరాజ్, కార్తీక్, జోహెబ్ హుస్సేన్,అఖిలేందర్, మంద.రాము,యుగంధర్ రెడ్డి,అనపటి.రాము,బెంగాలీ.రఘు, పుష్పక్, సురేష్,వడ్డేమాన్.రవి,నందిమల్ల .సుబ్బు,సునీల్వాల్మీకి,యాదగిరి,శివ, నందిమల్ల.రాము,మల్లేష్, అచ్యుతాపురం.యాదగిరి, అశోక్ పెద్దగూడెం,గోవిందు,మోహన్ తదితరులతో పాటు జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, పి.రమేష్ గౌడ్ ,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, సిరిగిరీ.మన్యం తదితరులు పాల్గొన్నారు.

## తన భూమిని సర్వే చేయించి న్యాయం చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కోరిన



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఆదివారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను తన క్యాంపు కార్యాలయంలో కలిసి మహబూబాబాద్ మండలంలోని శనిగపురం రెవిన్యూ శివారులో గల సర్వే నెంబర్లు 273, 274, 275, 278, 279 మరియు వాటి నెంబర్లలో 1973- 74 సంవత్సరంలో 38/ఈ టెన్స్ యాక్ట్ ద్వారా తన తాతలకు సంక్రమించిన వారసత్వ భూమి 72 ఎకరాలలో 62.23 ఎకరాల భూమిని డాక్టర్ జన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, జన్నపు రెడ్డి మంజుల, టి ఎఫ్ వై ప్రాజెక్టు అధినేత తాళ్లకోళ్ల పూర్ణచందర్ రెడ్డి, సింగం మనోహర్, కరుణావత్ వెంకన్న, కరుణావత్ రాధాబాయి, కుంచారపు వెంకటేశ్వర్లు, రామడుగు మధుసూదన్, చోడవరపు మోహన్ రావు లతోపాటు మరి కొంతమంది తనకు వారసత్వంగా సంక్రమించిన భూములను అక్రమంగా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించుకుని, అధికారులను తప్పుదోవ పట్టించి, అక్రమ పర్మిషన్లు పొంది, అక్రమ నిర్మాణాలు నిర్మించుకుంటున్నారు. ఈ విషయంపై గత 12 సంవత్సరాల నుండి కలెక్టర్ కార్యాలయం, జిల్లా రెవెన్యూ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా కూడా ఫలితం లేదు. ఇకనైనా తమరు దీనిపై స్పందించి తన వారసత్వ భూములను జిల్లా సర్వే అధికారితో సర్వే చేపించి తనకు న్యాయం చేయగలరని కోరారు. దీనికి స్పందించి హుస్సేన్ నాయక్ వెంటనే జిల్లా సర్వే అధికారిని భూక్య శ్రీను కు సంబంధించిన భూములను వెంటనే సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక సభ్యులు బోడ పృథ్వీరాజ్ నాయక్, ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్, బిజెపి మాజీ ఎంపీపీ ఎల్ది మల్లయ్య, జిల్లా నాయకులు ముల్లంగి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాసభను విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించారు

### ఉద్యమ ఉపాధ్యాయులు బొట్టు సురేష్



పాలకుర్తి (గౌతమ్ న్యూస్): పాలకుర్తి మండలం జనగామ జిల్లా శాతపురం గ్రామంలో భారత నాస్తిక సమాజం మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ గ్రామానికి చెందిన నాస్తిక సమాజ కుటుంబ సభ్యులు కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ప్రముఖ నాస్తిక ఉద్యమ ఉపాధ్యాయులు బొట్టు సురేష్ నాస్తిక ఉద్యమ నాయకులు బొట్టు శ్రీధర్ బీరెల్లి రవివర్మ,క్. కంజర్ల ప్రవీణ్, బి. ప్రశాంత్, జి. భరత్,వి. విష్ణును, వడ్డెర దేవరాజు తదితరులు ఆ గ్రామంలో విరివిరిగా కరపత్రాలు పంచి జూలై 24 నాటి మహాసభను విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహిస్తూ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేసీఆర్



తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఇచ్చిన సమన్లపై కేసీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ మేరకు అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. కమిషన్ సమన్లపై హైకోర్టు జులై 1న ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టుకు కేసీఆర్ వెళ్లారు. కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై రేపు(సోమవారం) సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. కాగా, తెలంగాణలో జరిగిన విద్యుత్ ఒప్పందాలపై జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కమిషన్ నియమించిన విషయం తెలిసిందే. అయితే ఈ కమిషన్ మాజీ సీఎం కేసీఆర్‌కు రెండోసార్లు నోటీసులు పంపించింది. విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో కేసీఆర్ పాత్రపై కమిషన్ వివరణ కోరింది. ఈ క్రమంలో తనను విచారణకు పిలవకూడదంటూ కేసీఆర్ తెలంగాణ హై కోర్టును ఆశ్రయించారు. అయితే కేసీఆర్‌కు న్యాయస్థానంలో చుక్కెదురైంది. కేసీఆర్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది.

## సంక్షేమ పథకాల్లో అక్రమ లబ్ధిదారులకు రికవరీ నోటీసుల నిలిపివేత

సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన, పొందుతోన్న అనర్హులకు నోటీసులివ్వడంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సంక్షేమ పథకాల్లో అనర్హులు లబ్ధిపొందినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, త్వరలోనే అర్హులే లబ్ధి పొందేలా స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేస్తామని పేర్కొంది. మార్గదర్శకాలు వచ్చే వరకూ రికవరీ నోటీసులు ఇవ్వొద్దని సీఎస్ శాంతి కుమారి అధికారులకు సూచించారు. అనర్హులకు లబ్ధి, రికవరీపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించనిట్లు వెల్లడించారు. ఈ క్రమంలోనే సంక్షేమ పథకాల్లో అక్రమంగా లబ్ధి పొందిన వారి నుంచి సొమ్ము రికవరీ చేసే చర్యలను తాత్కాలికంగా నిలిపివేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అర్హత లేకపోయినప్పటికీ ఆసరా పింఛన్లు, రైతుబంధు పొందారంటూ ఇటీవల ఇచ్చిన రికవరీ నోటీసులు వివాదాస్పదంగా మారడంతో ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సచివాలయం, జిల్లాస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ సంక్షేమ పథకాల్లో కొందరు అనర్హులు లబ్ధి పొందినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని సీఎస్ పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అనర్హులకు చేరకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలన్న అంశంపై వివిధ స్థాయిల్లో చర్చలు జరిగినట్లు వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం గుర్తించిన లోపాలు వాటిని ఎలా సరిదిద్దాలని అంశాలపై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే అవకాశం ఉందని సీఎస్ తెలిపారు. సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకే చేరడంతో పాటు ఇప్పటివరకు అక్రమంగా లబ్ధి పొందిన వారి నుంచి రికవరీ చేయడంపై ప్రభుత్వం త్వరలో స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయనుంది. ఈ క్రమంలో మార్గదర్శకాలు జారీ అయ్యే వరకు రికవరీ కోసం నోటీసులు, ఇతర చర్యలు చేపట్టరాదని కలెక్టర్లు, ఇతర అధికారులను సీఎస్ శాంతి కుమారి ఆదేశించారు.

## దుబాయ్ అంటే పెద్ద భవనాలే బొద్దింకలు కూడా తిరుగుతాయి - కేటీఆర్

దుబాయ్ అంటే పెద్ద భవనాలే బొద్దింకలు కూడా తిరుగుతాయన్నారు కేటీఆర్. మేక బ్రతుకు పుస్తకాన్ని ఆవిష్కరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనంతరం మాట్లాడారు. గల్ఫ్ దేశాల్లో వలసదారుల బ్రతుకులు చాలా దారుణంగా ఉంటాయని చెప్పారు. దుబాయ్ అనగానే అందరికి పెద్ద పెద్ద భవనాలు, పెద్ద పెద్ద రోడ్లు, బుర్జ్ ఖలీఫాలు కనిపిస్తాయి కానీ ఆ దుబాయ్ పక్కనే దేరా అనే ప్రాంతంలో డార్మెంట్రి రూంలో ఎంతో మంది పడుకుంటారని వివరించారు. నేను అక్కడికి వెళ్ళినప్పుడు కింద కూర్చుంటే బొద్దింకలు తిరుగుతున్నాయి, అక్కడే వాళ్లు తింటున్నారు.. వారంలో పని ఉంటే ఏడు రోజులు పని చేపించుకుంటున్నారన్నారు కేటీఆర్. వలస రెండు రకాలు.. విదేశాలకు వలస వెళ్ళడం. స్వదేశంలో నగరాలకు వలస వెళ్ళడం అని తెలిపారు. అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లాంటి విదేశాలకు వలస వెళ్లిన వాళ్లకు వలస ఆశల తోరణం.. వాళ్లు వెనక్కి తిరిగి చూసేది ఉండదు, వాళ్ల జీవితంలో ఒక మెట్టు ఎక్కినట్టేనని వివరించారు కేటీఆర్.

# సామాజిక ఉద్యమాలకు గుగులోత్ కిషన్ నాయక్ స్ఫూర్తి

## ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఆదివారం మహబూబాబాద్ జిల్లా స్థానిక పట్టణంలోని ఏబి ఫంక్షన్ హాల్ లో దళిత గిరిజన ఉపాధ్యాయ బంధుమిత్రుల సారధ్యంలో సామాజిక ఉద్యమకారుడు గూగులోత్ కిషన్ నాయక్ కి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ కిషన్ నాయక్ ఉపాధ్యాయుడుగా ఉంటూ అనేక సంవత్సరాలుగా పేదలకు విద్యార్థులకు బడుగు బలహీనవర్గాలకు సేవలందిస్తూ చేయూతనిస్తూ సహాయసహకారాలు అందించారు. వారి తండ్రి హతిరామ్ నాయక్ వారి ఆశయ సాధన కోసం పూలే అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాలకు జరిగే అన్యాయాల మీద అత్యాచారాల మీద దాడుల మీద దౌర్జన్యాల మీద స్పందించడం కిషన్ నాయక్ గొప్ప సామాజిక ఉద్యమకారుడు. అందరూ కిషన్ నాయక్ ను స్ఫూర్తితో సామాజిక ఉద్యమాలను నిర్వహించాలని మురళి నాయక్ అన్నారు.

### ఉపాధ్యాయుడు కిషన్ నాయక్ జీవితం

మాట కంచుకోట, మనసు మంచు శిఖరం, మకుటం లేని మహారాజు, మృధువైన మనస్తత్వం. విజయానికి పొంగిపోని, విషాదానికి కృంగిపోని నైజం. బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ల ఆలోచనలను పునికి పుచ్చుకొని, దళిత గిరిజనుల బాగు కోసం పరితపిస్తూ, అభ్యుదయ బాటలో నడుస్తూ క్కెలు పొందిన గుగులోత్ కిషన్ నాయక్ కి పదవీ విరమణ లభినందన అక్షర సుమాంజలి. దయార్థ హృదయా! జన్మలలో కెల్ల ఉత్తమమైన జన్మ మానవ జన్మ వృత్తులలో కెల్ల ఉత్తమమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి. అట్టి ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి, సుమారుగా 36 సంవత్సరాలుగా అవిరళ కృషి సల్పి విద్యార్థుల, ఉపాధ్యాయుల, అధికారుల, గ్రామస్థుల మరియు ప్రజాపతినిధుల ఆదరాభిమానాలు పొంది 30.06.2024 రోజున పదవీ విరమణ పొందిన, సాందర్యం కలిగిన అక్షర సూర్యుడా! ప్రాథమిక పాఠశాల జమాండ్లపల్లి, మహబూబాబాద్ జిల్లా పక్షాన మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తూ అందజేసే సన్మాన పత్రం. వామపక్ష భావజాలానికి కంచుకోట మానుకోట, మానుకోట జిల్లాలోని బాబునాయక్ తండాలో సత్తిరాం నాయక్, కైకబాయిల గారాల పట్టి మన కిషన్ ఐయక్ జూన్ 3, 1963 న జన్మించినారు..

### సంసార జీవనయానం:

విద్యావిజ్ఞాన సముపార్జన చేసిన మన గుగులోత్ కిషన్ నాయక్ జీవితం లో స్థిరపడాలని లక్ష్మీ తో 15 మే, 1985 సం?లో వైవాహిక బంధానికి మూడు ముళ్ళు వేసినారు. వారి అన్యోన్య దాంపత్యానికి గుర్తుగా కీ.శే. అర్జున, హారిక, మరియు వెన్నెలలు ఉదయించారు. వారిని ఉన్నత చదువులు చదివించి, హారిక బ్యాంక్ మేనేజర్ గా. వెన్నెలను పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ పూర్తి చేపించినారు. దిగువ మధ్యతరగతి గిరిజన తండాలో జన్మించి, ఒక భార్యకు మంచి భర్తగా, తోబుట్టువులకు ఏ బిష్టం వచ్చినా, తీర్చే అన్నగా, కడుపున పుట్టిన సంతానాన్ని రత్నాలుగా తీర్చి దిద్దిన ఒక తండ్రిగా, సోదర ఉపాధ్యాయులకు ఒక స్నేహితుడిగా, సలహాదారుగా, సౌమ్య శిలురుగా, దళిత గిరిజన పేద ప్రజలకు ఒక పెద్దదిక్కుగా పేరు తెచ్చుకున్న మీరు నిజంగా ధన్యజీవి.

### విద్య, ఉద్యోగం:

గుగులోత్ కిషన్ నాయక్ విద్యాభ్యాసం మానుకోటలోని



కంకరబోడ్ పాఠశాల యందు 10వ తరగతి వరకు, మాధ్యమిక విద్యను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వరంగల్ సి.కె.యం. కళాశాల యందు బి.ఎ. డిగ్రీని పూర్తిచేసి, 1984-86 ప్రభుత్వ ఐ.టి.ఐ యందు డిప్లొమా సివిల్ పూర్తి చేసిరి. వీరికి విద్యపై ఉన్న మమకారంతో ఎం.ఎ. రాజనీతి శాస్త్రం యందు పి.వి. పట్టా



పొందిరి. కిషన్ నాయక్ 06-09-1989 లో ఉపాధ్యాయుడిగా నియామకమై యం.పి.పి.ఎస్ పిల్లిగుండ్ల తండాలో 1989 నుండి 1992 (మహబూబాబాద్ మం?) వరకు, 1992 నుండి 1998 వరకు యం.పి.పి.ఎస్. కొత్త రెడ్యాలలో, 1998 నుండి 2009 వరకు యం.పి.పి.ఎస్. అనంతారంలో, 2009 నుండి 2013 వరకు యం.సి.పి.ఎస్ రోజ్యాతండ (మహబూబాబాద్ మం?) లో, ఎల్.ఎఫ్.ఎల్ ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొంది. 2013 నుండి 2015 వరకు బీల్యా నాయక్ తండాలో (కురవి మం), 2015 నుండి 2023 వరకు యం.పి.పి.ఎస్ కొత్తూరు (సి) లో, అక్టోబర్ 2023 నుండి 30-06-2024 వరకు యం.పి.పి.ఎస్. జమాండ్లపల్లి లో ఎస్.ఎఫ్.ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందినారు. ఆయా పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను సొంత ఖర్చులతో జాతీయ నాయకుల చిత్ర పటాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినారు. తాను పనిచేసిన పాఠశాలలో పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, టైలు, బెల్టులు అందించి, ప్రభుత్వ పాఠశాల పిల్లలను కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు. పాఠశాల పిల్లలకు ధీటుగా తీర్చిదిద్ది, తండాలలో విద్యాకుసుమాలు పూయించిన అక్షర తోటమాలి మన కిషనన్న, వివిధ పాఠశాలల్లో మీరు చేసిన సేవలకు గుర్తింపుగా సమాజంలోని రుగ్మతలను పారద్రోలుటలో మీ కృషిని, సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఎన్నో జాతీయ అవార్డులను చంద్రునికో నూలు పోగులాగా కిషనన్నకు అవార్డులు ఇచ్చి సత్కరించిరి.

### పొందిన అవార్డులు:

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు జాతీయ అవార్డులు, డా. బి.ఆర్. అంబేద్కర్ ఫిలోషన్ జాతీయ అవార్డు, మహాత్మ జ్యోతిభాపూలే జాతీయ అవార్డ్, ఇందిరా ప్రియదర్శిని, సావిత్రిబాయి పూలే జాతీయ దివార్ట్ (సోషల్ సర్వీస్), మధర్ థెరిస్సా అవార్డ్, కొమరం భీమ్, పద్మశ్రీ ఎన్.టి.ఆర్ అవార్డ్, మహాత్మగాంధీ అవార్డు, అబ్దుల్ కలాం అవార్డు, జిల్లా స్థాయిలో 5 సార్లు జిల్లా కలెక్టర్ల సామాజిక సేవా అవార్డులు తీసుకోవడం జరిగింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 10,116 రూ. క్యాష్ ఆవార్డు, స్వచ్ఛ విద్యాలయ పురస్కార అవార్డు తో పాటు కిషన్ నాయక్ సేవలు గుర్తించి 100 కు పైగా సన్మారాలు చేసి సత్కరించారు.

ఇంతటి అనుభవశాలి పదవి విరమణ పొందడం, విద్యార్థులకు తీరని లోటు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, సేవాలాల్ సేన జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవంతి మోహన్ నాయక్, ప్రొఫెసర్ డాక్టర్ బద్రునాయక్, టీపీఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ నరసింహారెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు టి.పి.టి.ఎఫ్ చెంచు శ్రీశైలం, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు సంక బద్రి నారాయణ, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ భీమ్ సాగర్, తెలంగాణ ఉద్యమ కారుడు, రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ మండలి సభ్యులు బాణోత్ రవికుమార్, ఘణపురపు అంజయ్య టౌన్ అధ్యక్షులు, బానోతు హరిసింగ్ 9 వ వార్డు కౌన్సిలర్ బండి వెంకన్న, 26.వ వార్డు అధ్యక్షులు బట్టు దేవ్ సింగ్ టౌన్ ఉపాధ్యక్షులు, ప్రముఖ జర్నలిస్టులు భువనగిరి శ్రీనివాస్, సాయి, చింతకుంట్ల యాకస్రం, టీటీడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు లావుడియా మనోహర్, జంగిలి మధు, శివరామకృష్ణ, మోహన్ నాయక్, తెలంగాణ ఉద్యమ కారుడు, రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ మండలి సభ్యులు బాణోత్ రవికుమార్, కురవి ఆలయ మాజీ ఛైర్మన్ బాదావత్ రాజు నాయక్, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు, కొత్తూరు.సి గ్రామ మాజీ సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి, బీఆర్ఎస్ కురవి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణోత్ రాము, చిన్నగూడూరు మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు బాదావత్ సురేష్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి ఇక్బాల్, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ ఖుర్షీద్ తోపాటు ప్రజా సంఘాల నాయకులు గుగ్గిల పేరయ్య, దుడ్డేల రామ్మూర్తి, హరినాయక్, భీమా నాయక్, బోడ లక్ష్మణ్, సోమవరపు వీరస్వామి, కళ్లెం వీరారెడ్డి, మైస నాగయ్య, కుటుంబ సభ్యులు కైక బాయ్, విజయ, తారాచంద్, హారిక వెన్నెల, రవితేజ, అరుంధతి,శారద, తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు. పలువురు కిషన్ నాయక్ సేవలను కొనియాడారు.

# అక్రిడేషన్ నూతన కమిటీ వేలవుతున్న వెళా...

### ఎదిరించే వాడు లేకపోతే, బెదిరించే వాడిదే రాజ్యం అవుతుందన్న రీతిన తయారైంది మానుకోటలో జర్నలిస్టుల సమస్య సభ్యత్వాలు అంటూ రోడ్డెక్కిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు. ఏ యూనియన్ లో చేరాలి, ఎవరు ఏం చేశారు, అంటూ నిలదీస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ లు....




మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలో జర్నలిస్ట్ సంఘాలు తమ తమ సభ్యత్వాలను పెంచుకొనే పనిలో పడ్డాయి. ఇన్నాళ్లు వర్కింగ్ జర్నలిస్ట్ లు అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని అర్హులైన అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేపట్టాలని మొర పెట్టుకున్నా పట్టించుకోని అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు ఇప్పుడు తమ తమ పదవులు ఉంటాయో ఉండవో అని మళ్ళీ అక్రెడిటేషన్ కమిటీ సభ్యులుగా వుంటే మరలా తమ ఆదాయ మార్గాలు మళ్ళీ మెరుగుపరచుకోవచ్చునని మా యూనియన్ లో ఇంతమంది జర్నలిస్ట్ లు ఉన్నారని చూపించి, రాష్ట్ర స్థాయి యూనియన్ సభ్యుల నుండి కూడా నిధులు తెచ్చుకోవచ్చని, భావించి తమ పదవులు నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్ట్ ల సమస్యలు పట్టించుకోని అక్రెడిటేషన్ కమిటీ సభ్యులుగా ఉన్న యూనియన్ నాయకులు మరలా అక్రెడిటేషన్ నూతన కమిటీ సమయం గడువు దగ్గర పడుతుండడంతో మా యూనియన్ లో చేరాలి అని గ్రూప్ లలో ఊదరగొడుతున్నారు. గత సంవత్సరం 2022 -2024 సంవత్సరంకుగాను సుమారు 400 కార్డులు మంజూరు చేశారు. మూడో విడత మంజుల చేయుటకై నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆ నోటిఫికేషన్ కి 130 మంది ఆన్లైన్ అప్లై చేసుకోగా, కమిటీ సభ్యులు ఒక్కసారి కూడా పట్టించుకోని, వీరికి కార్డు ఇవ్వాలా వద్దా అని ఒక్కమారు కూడా కూర్చొని చర్చించకపోవడం బాధాకరం. ఇకనైనా కమిటీ సభ్యుల్ని మార్చి, నూతన కమిటీని ఎన్నుకోవాలని వర్కింగ్ జర్నలిస్టులు సూచిస్తున్నారు. గత అక్రిడేషన్ కార్డు గడువు ముగిసి 20 రోజులు కావస్తున్న, కమిటీ సభ్యులు ఒక ప్రకటన కూడా చేయకపోవడం జర్నలిస్టుల అ గౌరవాన్ని సూచిస్తుంది. పిల్లల చదువుల విషయంలో కూడా అక్రిడేషన్ కమిటీ ఒక ప్రకటన చేయకపోగా, తోడి జర్నలిస్టులకు ధైర్యం చెప్పలేకపోయారు. మళ్ళీ అక్రెడిటేషన్ కమిటీ సభ్యులుగా వీరినే ఎంపిక చేస్తే ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్న నిజమైన వర్కింగ్ జర్నలిస్ట్ లు తమ గోడు ఎవరితో చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఆదాయ మార్గాలు చూసుకుంటూ నకిలీ విలేకరులకు అక్రెడిటేషన్ కార్డుల మంజూరు చేసి ఆదాయ సముపార్జన కొరకు మాత్రమే పనిచేసే యూనియన్ నాయకులగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడని యూనియన్ నాయకుల నుండి దూరంగా ఉండండి అంటూ నిజమైన వర్కింగ్ జర్నలిస్ట్ లు పిలుపునిస్తున్నారు. జివో నెం 239 ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి అక్రెడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉన్న కమిటీ సభ్యులు నియమ నిబంధనలు పాటించకుండా అక్రెడిటేషన్ కు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించి వారికి కార్డుల మంజూరు చేయకుండా అడ్డుపడ్డ అక్రెడిటేషన్ కమిటీ సభ్యులను బహిష్కరించి నకిలీ జర్నలిస్ట్ లను తులనాడలని తద్వారా మీడియా యొక్క ప్రాముఖ్యతను గొప్పదనాన్ని చాటాలని వర్కింగ్ జర్నలిస్ట్ లు కోరుతున్నారు. ఒక యూనియన్ నాయకుడిగా ఉంటూ జిల్లా జర్నలిస్టుల అధ్యక్షుడును అంటూ జిల్లాలోని ప్రముఖులను తన గ్రూపుల్లో జోకుతూ అందిన కాడికి వారి దగ్గర నుంచి వసూలు చేస్తూ జర్నలిజంను తాకట్టు పెడుతున్నారు ఈ అక్రెడిటేషన్ సభ్యులుగా ఉన్న యూనియన్ నాయకులు. ఇంకా ఎంతకాలం ఇలా చెప్పుకుంటూ పోతారు. ఒక మేధావి మౌనం వల్ల అసమర్థుడు రాజ్యమేలుతాడు అన్న మాట ఎంత నిజమో..... ఎదిరించే వాడే లేకపోతే బెదిరించే వాడిదే రాజ్యం అవుతుందన్న రీతిన తయారైంది మహబూబాబాద్ లో జర్నలిస్టుల సమస్య.ఇంకా ఏదో గ్రూప్ సభ్యత్వం అంటూ ఒకరిని పట్టుకు వేలాడుదాం.... ఇకనైనా మేల్కొనండి ఒకరి స్వార్థం కోసం మన జీవితాన్ని అంకితం చేద్దామా...? మనల్ని గుర్తించని యూనియన్ సభ్యత్వాలు మనకు అవసరమా...? ఒక ఊరు అబివృద్ధికి కోసం ఊరిలోని ఓటర్లంత ఓటింగ్ గు దురంగా ఉండి ప్రజా ప్రతినిధుల చేతా ఎలా పని చేయించుకుంటారో.... అక్రెడిటేషన్ కమిటీ సభ్యుల చేత మోసపోయిన వర్కింగ్ జర్నలిస్టులందరూ ఒక తాటిపైకి వచ్చి నిజమైన జర్నలిస్టుల కోసం పోరాడే యూనియన్ కి మద్దతిచ్చి అందులో చేరాలని నిర్ణయించుకున్నారు. తమని గుర్తించి తమ సమస్యలపై పోరాడే యూనియన్లకే తమ మద్దతు తెలుపుతామంటూ ఒక్కటవుతున్నారు. ఇన్నాళ్ళు దగాపడ్డ అక్రెడిటేషన్ కార్డులకు అర్హులైన జర్నలిస్ట్ లకు ఇవ్వాలి అని అడుగుతున్నారు.

## చరిత్ర సృష్టించిన ప్రధాని మోదీ.. ఏకంగా 100 మిలియన్ల ఫాలోవర్లు



ఢిల్లీ: నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ప్రధాని మోదీ మరో చరిత్ర సృష్టించారు. ఆయన ఎక్స్ ఖాతాను అనుసరిస్తున్న వారి సంఖ్య తాజాగా 100 మిలియన్లకు చేరింది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన నేతల్లో మోదీ అగ్ర స్థానంలో నిలవగా.. ఎక్స్ ద్వారా ఆయన మరో రికార్డు నెలకొల్పారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన నెలకొల్పిన తొలి రికార్డ్ ఇదే. చాలా మంది రాజకీయ నాయకులకు సోషల్ మీడియాలో ఫాలోయింగ్ ఉన్నప్పటికీ, మోదీ వారందరికీ అందనంత ఎత్తులో ఉన్నారు. లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీకి ఎక్స్‌లో 26.4 మిలియన్లు, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు 27.5 మిలియన్లు, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌కు 19.9 మిలియన్లు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి 7.4 మిలియన్లు, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు 6.3 మిలియన్లు, తేజస్వి యాదవ్‌కు 5.2 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉండగా, ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌కు 2.9 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్(38.1), పోప్ ఫ్రాన్సిస్(18.5) ఫాలోవర్లు ఉన్నారు. ఇక మోదీకి యూట్యూబ్‌లో 25 మిలియన్లు, ఇన్‌స్టాగ్రామ్‌లో 91 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఆయన 2009లో సోషల్ మీడియాలోకి ఎంట్రీ ఇచ్చారు. అప్పటి నుంచి రాజకీయాలు, సందేశాత్మక పోస్టులు చేస్తూ నెటిజన్లను ఆకట్టుకున్నారు. ఆకర్షణీయమైన పోస్టులను ఆయన రీపోస్ట్ చేస్తారు. సాధారణ పౌరులను కూడా అనుసరిస్తారు.

వారి సందేహాలను తీరుస్తారు. పెయిడ్ ప్రమోషన్లు, బాట్‌లను ఆయన ఎప్పుడూ ఆశ్రయించలేదు. ఎవరినీ బ్లాక్ చేయలేదు. బీజేపీ వరుసగా మూడో సారి గెలవడానికి సోషల్ మీడియా కూడా ఒక కారణమే. ఇందులో మోదీ సోషల్ మీడియా అకౌంట్లు కీలకంగా వ్యవహరించాయి.

## డోనాల్డ్ ట్రంప్‌పై కాల్పులు, గాయాలు



అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పై కాల్పులు జరిగాయి. శనివారం పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ర్యాలీలో పాల్గొన్న సమయంలో కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో ట్రంప్ గాయపడ్డారని వార్తా సంస్థ అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది. ఈ ఘటన జరిగిన తర్వాత సెక్యూరిటీ ట్రంప్‌ను స్టేజీ నుంచి బయటకు తీసుకెళ్లడంతో ముఖంపై రక్తం కారినట్లు కనిపించింది. అధ్యక్షుడు జో బైడెన్, ఆయన పరిపాలన గురించి ట్రంప్ మాట్లాడుతున్నప్పుడు కాల్పులు జరిపినట్లు తెలిసింది. కాల్పులు జరిగిన వెంటనే సీక్రెట్ సర్వీస్ ఏంజెట్ ట్రంప్‌ను కవర్ చేశారు. దాంతో.. ఆయనకు మరిన్ని బుల్లెట్లు తగలకుండా కాపాడారు. ఆ తర్వాత స్టేజ్ నుంచి బెయిటింగ్ వెహికల్ వద్దకు తరలించారు. ట్రంప్ క్షేమంగా ఉన్నారని.. ఆయన రక్షణ కోసం చర్యలు చేపట్టామని సీక్రెట్ సర్వీస్ ఒక ప్రకటనలో తెలిపింది. స్థానిక అధికారులు క్రైమ్ సీన్‌గా అభివర్ణించిన వేదికపై ట్రంప్ వెళ్లిన కొద్దిసేపటికే పోలీసులు ఫెయిర్‌గ్రౌండ్‌ను ఖాళీ చేయడం ప్రారంభించారు. మరోవైపు ట్రంప్‌ను సెక్యూరిటీ స్టేజ్‌పై నుంచి తీసుకెళ్తున్నప్పుడు ప్రేక్షకులు హర్షధ్వానాలతో... తన పిడికిలిని గాలిలోకి చూపిస్తూ కనిపించారు ట్రంప్. వేదికపై నుంచి వెళ్లిన వెంటనే సాయుధ పోలీసులు పోడియం వద్దకు చేరుకున్నారు. ట్రంప్ పెద్ద కుమారుడు, డోనాల్డ్ ట్రంప్ జూనియర్ ఈ ఘటనపై స్పందించారు. అతను మాట్లాడుతూ.. "అమెరికాను రక్షించడానికి అతను ఎప్పటికీ పోరాటాన్ని ఆపరు" అని ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఒక అమెరికన్ జెండా ముందు తన పిడికిలి పైకెత్తి, ట్రంప్‌ని ముఖం రక్తంతో నిండిన ఫోటోను ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఇక దీనిపై స్పందిస్తున్న పలువురు రాజకీయ నాయకులు ఇలా హింసాత్మకంగా మారడం ఏమాత్రం సరికాదని చెబుతున్నారు.

## ఈ ప్రభుత్వాన్ని పడగొడతామని ఆంబోతుల్లా మాట్లాడుతున్నారు.. సీఎం తీవ్ర విమర్శలు



బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కాంగ్రెస్ హైదరాబాద్?కు ఏం చేసింది అంటున్నారు.. 'ఔటర్ తెచ్చింది మేము.. ఐటీ తెచ్చింది మేము.. ఎయిర్ పోర్ట్ కట్టింది మేము' అని రేవంత్ రెడ్డి తెలిపారు. మీరేం చేశారు.. గంజాయి, డ్రగ్స్ తెచ్చారని బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తాము ఏదో ఒకటి చేసుకుంటూ పోతుంటే.. కాళ్ళల్ల కట్టె పెట్టే పనిలో వాళ్ళు ఉన్నారని మండిపడ్డారు. వీళ్ళ పని ఐపోయింది అన్నోడు ఎక్కడ ఉన్నాడు.. కనపడకుండా పోయాడని సీఎం విరుచుకుపడ్డారు. రోజూ ఎవరున్నారు.. ఎవరూ లేరు అని లెక్క పెట్టే పనిలో ఉన్నాడని బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేశారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడితేనే అభివృద్ధి జరుగుతుందని ప్రకాష్ గౌడ్ లాంటి వాళ్లు కాంగ్రెస్?లో చేరారని సీఎం పేర్కొన్నారు. రేవంత్ బలపడితే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అందరూ తమ వైపు వస్తున్నారన్నారు. పార్టీలోకి వచ్చే వాళ్లకు ఏమిస్తా.. నా దగ్గర ఏముందని.. నా అంగీ లాగు అమ్మినా పైసా రాదని సీఎం తెలిపారు. ప్రకాష్ గౌడ్?కి, ఎగ్గే మల్లేశంకి పైసలు తక్కువ ఉన్నాయా.. ఎగ్గె మల్లేషమే ప్రపంచ బ్యాంకుకి అప్పు ఇచ్చే స్థాయిలో ఉన్నారని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని పడదోస్తామని ఇద్దరు ఆంబోతుల్లా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. మైసమ్మకి ఇచ్చిన ఆంబోతులాగా ఉన్నారు వాళ్ళని దుయ్యబట్టారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఈ ప్రభుత్వాన్ని పడగొడతం పడగొడతామంటున్నారు.. మీరు పడగొడతామంటే తాము నిలబెడతామంటూ ఎమ్మెల్యేలు తమ దగ్గరికి వస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ఒకడు మూడు నెలలు.. ఇంకోడు ఆరు నెలలు కూడా ఉండదంటున్నారు.. మూడు నెలలు ఆరు నెలలు కాదు.. పదేళ్లు ఈ ప్రభుత్వాన్ని నిలబెడతామంటూ ఎమ్మెల్యేలు ముందుకు వచ్చారని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏమి చేయలేనోడు.. ఆరు నెలల్లో తాము ఏం చేయలేదని మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీసిన వాళ్ళు.. ఏడు లక్షల కోట్లు అప్పులు చేసి తెలంగాణ ప్రజల నెత్తిన మోపారన్నారు. మాటలు మాట్లాడుతున్న మొనగాళు ... చేసిన అప్పులకు ప్రతినెల 7000 కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. ఏడాదికి 72,000 కోట్లు వడ్డీకే సరిపోతుంది.. తెలంగాణ సంసారం అప్పుల పాలయిందన్నారు. ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## సోమశిల జలాశయాన్ని పరిశీలించిన మంత్రులు



నెల్లూరు జిల్లాలోని సోమశిల జలాశయాన్ని రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణలతో కలిసి రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన జరిగిందని, రాష్ట్ర విభజన వల్ల జరిగిన నష్టం కంటే జలవనరుల శాఖకు గత ప్రభుత్వ హయాంలోనే ఎక్కువ జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రంగా విమర్శించారు. సోమశిల లాంటి జలాశయాన్ని ప్రమాదకర పరిస్థితిలోకి తీసుకొచ్చారన్నారు. ఆఫ్రాన్ దెబ్బతిని మూడేళ్ళయినా మరమ్మతులు చేయలేదన్నారు. దీనికి మరమ్మతులు చేయకపోతే డ్యామ్ కొట్టుకోపోయే ప్రమాదం వుందన్నారు. అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన వ్యక్తే జలవనరుల శాఖ మంత్రిగా వున్నా ఏమీ చేయలేదన్నారు. గేట్లకు చెందిన రోప్స్ కూడా దెబ్బతిన్నాయని.. కనీసం గ్రీస్ కూడా పెట్టలేదన్నారు. 60 రోజుల్లో ఆఫ్రాన్ మరమ్మతు పనులను ప్రారంభిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

## బీఆర్ఎస్ కు షాక్..

### బండి సంజయ్ తో కరీంనగర్ మేయర్ భేటీ..



కేంద్రమంత్రి బండి సంజయ్ తో కరీంనగర్ మేయర్ సునీల్ రావు భేటీ అయ్యారు. పలువురు కార్పొరేటర్ లతో కలిసి ఓ హెూటల్ లో బండి సంజయ్ తో మేయర్ భేటీ అయ్యారు. స్మార్ట్ సిటీ నిధుల కోసం మేయర్ బీఆర్ఎస్ కార్పొరేటర్లు కలిసామని అంటున్నారు. కొంతకాలంగా బండి సంజయ్ తో మేయర్ సన్నిహితంగా ఉంటున్నారని టాక్. ఎన్నికల ముందు వరకు బీజేపీ, బండి సంజయ్ పై మేయర్ నిప్పులు చెరిగిన విషయం తెలిసిందే. బండి సంజయ్ కేంద్ర మంత్రి అయ్యాక సునీల్ రావు పలు మార్లు కలిశారు. అంతేకాకుండా.. తాజాగా సంజయ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో మేయర్ పెట్టిన పోస్ట్ లు వైరల్ అయ్యాయి. సునీల్ రావు బీజేపీ లో చేరడం దాదాపు ఖాయమనే ప్రచారం జరుగుతుంది. జూలై 11న (గురువారం) సోషల్ మీడియాలో కరీంనగర్ మేయర్ సునీల్ రావు పోస్ట్ వైరల్ గా మారిన విషయం తెలిసిందే.. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెబుతూ పోస్టర్ విడుదల చేశారు. గతంలోనూ సంజయ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ కేసీఆర్, కేటీఆర్, బండి సంజయ్ ఫోటోలతో సునీల్ పోస్టర్ పోస్ట్ చేశారు. కేంద్ర మంత్రి గా సంజయ్ మొదటి సారి వచ్చిన సమయంలో మేయర్ సునీల్ రావు కలిసారు. అయితే ఆయన పార్టీ మారే యోచనలో వున్నట్లు తెలుస్తుందని వార్తలు వచ్చాయి. అలాంటి ఏమీ లేదంటూ కొట్టిపడేశారు సునీల్ రావు. అయితే ఇప్పుడు బండి సంజయ్ విషెష్ చేస్తూ పోస్ట్ పెట్టడంతో సునీల్ రావు బీజేపీలో చేరడం ఖాయమని బీఆర్ఎస్ వర్గాలు మండిపడుతున్నారు. దీనికి నిదర్శనమే బండి సంజయ్ పుట్టిన రోజు విషెస్ తెలుపుతూ పెట్టిన పోస్ట్ లో కేసీఆర్, కేటీఆర్ ఫోటో లేకుండా తన ఫోటో పెట్టడం. ఈ పోస్ట్ పై పార్టీ వర్గాలు సీరియస్ అవుతున్నారు. బీఆర్ఎస్ నాయకుల ఫోటో లు లేకుండా విషెస్ పోస్టర్ వేయడం పై చర్చలు మొదలయ్యాయి. మేయర్ కూడా కారు దిగి కసాయం కండువా కప్పుకుంటారనే వార్తలు మొదలయ్యాయి. మరి దీనిపై ఇంకా క్లారిటీ ఎందుకు ఈ పోస్టర్ చాలు అంటూ బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. అయితే దీనిపై మేయర్ సునీల్ రావు ఇంకా క్లారిటీ ఇవ్వలేదు. దీనిపై స్పందన కూడా లేకపోవడంపై సర్వత్రా చర్చ జరుగుతుండగా ఇవాళ మళ్లీ మేయర్ సునీల్ రావు.. బండి సంజయ్ తో భేటీ కావడంపై సర్వత్రా చర్చకు దారితీస్తోంది.

# చైనా వాళ్లు వస్తేనే మోటార్ ఆన్!

### 'సీతారామ'పై కాళేశ్వరం భయం

### ప్రాజెక్టులో తెరపైకి డిఫెక్ట్ లయబులిటీ క్లాజ్

### ఎత్తిపోతల ట్రయల్‌రన్‌కు సిద్ధమైన ప్రభుత్వం

### పంప్‌హౌస్‌లలో చైనా మోటార్ల వినియోగం

### ఆ దేశ ఇంజనీర్ల కోసం ఎదురుచూపులు



భద్రాద్రి కొత్తగూడెం: సీతారామ ఎత్తిపోతల పథకం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. నిధుల వ్యయం నుంచి పంప్‌హౌస్‌లో మోటార్లు నడిపించే వరకు ప్రతీ అంశంలో జాగ్రత్తలు తీసుకుంటోంది. అక్విడెక్టులు, పంప్‌హౌస్‌ల నిర్మాణం రెండేళ్ల క్రితమే పూర్తయ్యాయి. అయితే ప్రధాన కాల్వల నిర్మాణం పూర్తి కాకపోవడంతో రూ.వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరాకు సాగునీరు అందలేదు. దీంతో ఇప్పటి వరకు అందుబాటులోకి వచ్చిన సీతమ్మసాగర్ ప్రధాన కాల్వను నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు కలిపేలా కొత్తగా రాజీవ్ కెనాల్‌కు శ్రీకారం చుట్టారు. రాజీవ్ కెనాల్ ద్వారా ఈ ఖరీఫ్ సీజన్‌లో 1.50 లక్షల ఎకరాలకు గోదావరి నీరు అందించాలని నిర్ణయించారు.

#### డ్రై రన్‌కు వెనకడుగు..

భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరులో ఉన్న మొదటి పంప్‌హౌస్‌లో 25 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఆరు మోటార్లు, రెండో పంప్‌హౌస్‌లో 40 మెగావాట్ల సామర్థ్యం గల ఆరు మోటార్లు, మూడో పంప్‌హౌస్‌లో 40 మెగావాట్ల సామర్థ్యం గల మోటార్లు ఐదు, 30 మెగావౌట్ల సామర్థ్యం గల మోటార్లు రెండు ఉన్నాయి. ప్రస్తుత అవసరాల ప్రకారం ఒక్కో పంప్‌హౌస్‌లో ఒక్కో మోటార్‌ను నడిపించి నీటిని లిఫ్ట్ చేసినా సరిపోతుంది. దీంతో ఈ పంప్‌హౌస్‌ల్లో డ్రై రన్‌కు వడివడిగా ముందుకు కదిలిన ప్రభుత్వం.. చివరి నిమిషంలో వెనకడుగు వేసింది.

#### చైనా తంటాలు..

మూడు పంప్‌హౌస్‌ల్లో మొత్తం 19 మోటార్లను చైనాకు చెందిన షాంఘై ఎలక్ట్రిక్ కంపెనీ రెండేళ్ల క్రితమే బిగించింది. అయితే ప్రధాన కాల్వల నిర్మా ణం కాకపోవడం, విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో రెండేళ్లుగా అవి ఖాళీగానే ఉన్నాయి. దీంతో కంపె నీకి చెందిన ఇంజనీర్లు చైనా వెళ్లిపోయారు. రెండేళ్ల పాటు మోటార్లు, పంపులు అలాగే ఉండటంతో వా టి ప్రస్తుత పరిస్థితి ఏంటనే అంశంపై స్పష్టత లేదు.

#### విదేశాంగ శాఖకు చేరిన పంచాయితీ

ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు అంశంపై ఇటు ఎల్అండ్‌టీ, అటు రాష్ట్ర ప్రభుత్వం మధ్య డిఫెక్ట్ లయబులిటీ అంశంపై వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో సొంతంగా మోటార్లు ఆన్ చేసి రిస్క్ తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. దీంతో చైనా బృందాన్ని త్వరగా ఇక్కడకు తీసుకొచ్చేందుకు విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌ను సంప్రదించారు. సాధ్యమైనంత త్వరగా చైనా ఇంజనీర్లను రప్పించేలా ప్రయత్నిస్తున్నారు తప్పితే రిస్క్ తీసుకొని మోటార్లు ఆన్ చేసేందుకు సాహసించడం లేదు. ఆగస్టు 15 నాటికి సారునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, స్టాండర్డ్ ప్రొటోకాల్ ప్రకారమే ముందుకెళ్లడం మేలనే భావనలో ప్రభుత్వం ఉంది.

# జీవో 317పై అభ్యంతరాల వెల్లువ

- ఆన్‌లైన్‌లో వినతులు సమర్పించిన 52,235 మంది ఉద్యోగులు
- అత్యధికంగా పాఠశాల విద్యాశాఖ పరిధిలో 20 వేల వినతులు
- పరిష్కారం కోసం 18న మంత్రివర్గ ఉపసంఘం భేటీ
- ఇందుకు శాఖల వారీగా వివరాల సేకరణకు ఉపక్రమించిన జీఏడీ
- నిర్ణీత ఫార్మాట్‌ను రూపొందించి శాఖలకు పంపిన ప్రభుత్వం




హైదరాబాద్: రాష్ట్రంలో నూతన జోనల్ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం జారీ చేసిన జీవో 317కు అనుగుణంగా చేపట్టిన ఉద్యోగ కేటాయింపులపై అభ్యంతరాలు వెల్లువెత్తాయి. జీవో 317 ద్వారా నష్టపోయిన, ఇబ్బందులకు గురైన వారికి న్యాయం చేస్తామని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చాక ఆయా ఉద్యోగుల నుంచి ఆన్‌లైన్‌లో వినతులను స్వీకరించింది. ఈ క్రమంలో 33 ప్రభుత్వ శాఖల నుంచి ప్రభుత్వానికి ఏకంగా 52,235 మంది ఉద్యోగులు వినతులు సమర్పించడం గమనార్హం. దీన్నిబట్టి రాష్ట్రంలో నూతన జోనల్ విధానంలో భాగంగా జరిపిన కేటాయింపుల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో స్థానచలనం కలిగిన ఉద్యోగుల్లో దాదాపు 80 శాతం మంది ఉద్యోగులు నష్టపోయామని అంటున్నారు. వీరికి న్యాయం చేస్తామన్న హామీ మేరకు ప్రభుత్వం.. ముగ్గురు మంత్రులతో కూడిన కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీలో సభ్యులుగా ఐటీ మంత్రి డి.శ్రీధర్‌బాబు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నారు. ఈ కమిటీ ఇప్పటికే పలుమార్లు భేటీ అయ్యి క్షేత్రస్థాయి నుంచి వినతులు స్వీకరించింది. ఈ కమిటీ ఈ నెల 18న మరోమారు సమావేశం కానుంది. అనంతరం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది.

#### విద్యాశాఖ నుంచి అత్యధిక వినతులు

జీఓ 317 కేటాయింపులతో అన్యాయం జరిగిందంటూ వచ్చిన వినతుల్లో అత్యధికులు విద్యాశాఖ నుంచే ఉన్నారు. పాఠశాల విద్యాశాఖ నుంచి 20,209 దరఖాస్తులు రాగా.. 11,417 దరఖాస్తులతో హెూంశాఖ ఆ తర్వాతి స్థానంలో ఉంది. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నుంచి 4,833 దరఖాస్తులు, రెవెన్యూ శాఖ నుంచి 2,676 దరఖాస్తులు, పంచాయతీరాజ్ నుంచి 2,390 దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. సాంఘిక సంక్షేమ శాఖ నుంచి 1,797, అటవీ, పర్యావరణ శాఖ నుంచి 1,235, గిరిజన సంక్షేమ శాఖ నుంచి 1,140 వినతులు వచ్చాయి. పది శాఖల నుంచి వందలోపు, మిగతా శాఖల నుంచి వచ్చిన దరఖాస్తులన్నీ వెయ్యిలోపు ఉన్నాయి. మొత్తం వినతుల్లో జిల్లా స్థాయి కేడర్‌లో 36,982 మంది ఉద్యోగులు ఉండగా, జోనల్ స్థాయిలో 12 వేల మంది ఉద్యోగులు, మల్టీ జోనల్ స్థాయిలో 3,253 మంది ఉన్నారు. ఈ దరఖాస్తులను శాఖల వారీగా పరిశీలించిన అధికారులు సాధ్యాసాధ్యాలపై ఒక అంచనాకు వచ్చినట్లు సమాచారం.

#### 18న కేబినెట్ సబ్ కమిటీ ముందుకు...

శాఖల వారీగా జీఓ 317 వినతుల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉప సంఘం ఈనెల 18న సచివాలయంలోని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చాంబర్‌లో భేటీ కానుంది. ఈ సమావేశంలో ప్రభుత్వ కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు పాల్గొనాలని ప్రభుత్వ సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ) ఆదేశించింది. ఈనెల 16 నాటికి శాఖల వారీగా వచ్చిన వినతుల సంఖ్య, ఇందులో పరిష్కరించినవి, పరిష్కరించనివి, తిరిస్కరించినవి, కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్నవి, శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నవి, కోర్టు తీర్పు వెలువడినవి, శాఖలో కేడర్ స్ట్రెంగ్త్, కేటగిరీ వారీగా కేడర్ తదితర పూర్తిస్థాయి సమాచారాన్ని నిర్ణీత ఫార్మాట్‌లో సమర్పించాలని జీఏడీ ఆదేశించింది. ఈమేరకు జీఏడీ రూపొందించిన ఫార్మాట్‌తో కూడిన నోట్‌ను సాధారణ పరిపాల విభాగం కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు జారీ చేశారు.

# కులగణనకి ఇంకెన్నాళ్లు..




జన గణ మన అధినాయక జయహే భారత.. అనేవాళ్లు 140 కోట్ల జనాభాలో 70 కోట్లమంది బీసీలు. అలాగే భారత్‌కు జై అనేవాళ్లలో జనగణన నహి అనేవాళ్లు పిడికెడు మంది. పాలకులు ....మూడువేల కులాలుంటే... ముప్పై కులాలు కూడా చట్టసభల మెట్లు నేటికీ ఎక్కకపోవడం అన్యాయం కాదా! ఇవన్నీ చూస్తుంటే ఆలోచనా పరులకు కళ్లలో నీళ్లు వస్తున్నాయి... అర్థ శతాబ్దపు అజ్ఞానాన్ని స్వాతంత్రం అందమా? అన్న కవి మాటలు గుర్తొస్తున్నాయి. బీసీల లెక్కా పత్రం పక్కకు పెట్టడం ఇంకెన్నాళ్ళు.. వారి లెక్కలను పక్కకు పెట్టేవాళ్ళు పిడికెడు మంది పాలకులు మాత్రమే .... అసలు లెక్క తేలకపోవటమే పాలకుల అంతరమా .... లెక్క తెలిస్తే చిక్కుముడులు వస్తాయనే భయమా... ఒకవేళ లెక్క తేలకపోయినా.... లెక్కల పేరుతో గందరగోళం సృష్టించినా... కొంచెం వెనుకా ముందు అయినా చిక్కుముడులు విప్పే సంఖ్య సత్తా బీసీలకు ఉంది... అసలు వడ్డీ తీసుకునే తెచ్చుకునే రోజులు ఉంటాయి. అని కవి గుర్రం జాషువా అన్నారు ..

#### రాజకీయ అనాధలుగా బీసీలు


రెండు రేళ్ల నాలుగు అనేది ఎంత నిజమో ఈ దేశంలో బీసీలు 60 శాతం దాకా ఉన్నరన్నది అంతే నిజం. నోరులేని మూగజీవులు బీసీలు... సకల రంగాలలో వారికి జరుగుతున్న అన్యాయం ఏంటో సరిగా చెప్పుకోలేని సాంఘిక వెనుకబాటుతనంలో ఉన్న రాజకీయ అనాధలు బీసీలు... వారి సామాజిక, ఆర్థిక వెనుకబాటు తనాన్ని ఆసరాగా చేసుకొని ఏడున్నర దశాబ్దాలుగా వంచనకు సామాజిక, ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతున్నారు. ఈ అవమానాలకు అసమానతలకు గురవుతున్న బీసీలు ఎందుకు ఐక్యం కాలేకపోతున్నారు

#### చుక్కలు చూపించిన బీసీలు

మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో... బీసీ జనాభా లెక్కలు చెయ్యమన్న బీజేపీకి బీసీలు చుక్కలు చూపించారు... అందుకని ఈ పరిణామాత్మక, గుణాత్మక మార్పులు గుర్తించి తెలంగాణ, ఏపీ సహా దేశవ్యాప్తంగా పక్కాగా కుల ఆధారిత లెక్కలు తియ్యాలి. సమాజంలో సగానికి పైగా ఉండి అవమానాల్లో, అవకాశాల్లో మగ్గిపోతున్నారు బీసీలు. అందుకే లెక్కలు కావాలి. సకల రంగాల్లో అసమాన పంపిణీని సమానం చేసేందుకే బీసీలు ముక్త కంఠంతో లెక్కలు అడుగుతున్నారు. గణతంత్రం జనతంత్రం కావాలంటే! జనగణన ఇంకెన్నాళ్లని బీసీలు మేధావులు అడుగుతున్నారు...ఈ దేశంలో చెట్లకు పుట్టలకు లెక్కలున్నాయి. సమాజంలో ప్రాణం ఉన్న మనుషులకు ఎందుకు లెక్కలు తియ్యరని ముక్త కంఠంతో బీసీలు డిమాండ్ చేస్తున్నారు...

#### మనుషుల లెక్కలపై మల్లగుల్లాలెందుకు


గత ప్రభుత్వం రకరకాల కారణాలతో కేవలం పంచాయతీ రాజ్ రిజర్వేషన్లు 17-18 శాతానికే పరిమితం చేసి బీసీలకు అన్యాయం చేసింది... రాహుల్ గాంధీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించటం దేశవ్యాప్తంగా చర్చ అయ్యింది. అంతేందుకు ఇండియా కూటమిలో ఇది ఎలక్షన్ ఎజెండాగా మారింది. లెక్కలు చేయం అన్న బీజేపీకి అరకొర మెజారిటితో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. దీంతో బీజేపీ సతమతమవుతోంది. బీజేపీ పదేళ్లు అధికారంలో ఉండి... కుల ఆధారిత లెక్కలు చెయ్యబోమని చెప్పటంతో ఉత్తరాదిలో జనరల్ సీట్ అయిన అయోధ్యలో కూడా బీజేపీ ఎంపీ ఓడిపోయారు. ఇందుకు కుల జనగణన చెయ్యకపోవడం కూడా ఓ కారణమే...



#### ఇంటింటి సర్వేతో కులాల లెక్కలు

బీసీ కమిషన్ మధ్యంతర ఉత్తర్వులతో మమ అనిపించొద్దు. ఇంటింటి సర్వేతో అన్నీ కులాల లెక్కలు తియ్యాలి. కుల సంఘాలు అన్నీ బీసీ కుల మేధావులతో సమగ్రంగా చర్చించి చెయ్యాలి... కొన్ని రకాల మీటింగులకు విద్యార్థులను వాడుకుంటున్నారు... వారిని అలాకాకుండా కులగణనకు ఉపయోగించవచ్చు.టిక్‌లు కొట్టే కాలమ్స్ ఉంటాయి తేలికగా చెయ్యొచ్చు. ఎనిమిదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన వారికి వారి ప్రాంతంలోనే యాభై ఇళ్లు కేటాయించి..ఉద్యోగులతో మూఢంచెలుగా చెక్ చేసి మూడు నుంచి ఐదు రోజుల్లో రాష్ట్రం మొత్తం లెక్కలు తీయొచ్చు. ఇలాంటి విధానాన్ని ప్రభుత్వం రూపొందించాలి. స్వాతంత్రం.. గణతంత్రం అయితేనే అది ప్రజాతంత్రం అవుతుంది. గణతంత్రం పేరుతో నిర్వహించేది అంతా ప్రజాస్వామ్యం కాదు. అది చోర తంత్రం ..అందుకే కులగణన చెయ్యాలి.

## మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండేను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు



ముంబై పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో భేటీ అయ్యారు. షిండే ఆహ్వానం మేరకు సీఎం చంద్రబాబు ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. మహారాష్ట్ర సీఎం అధికారిక నివాసమైన వర్షకు విచ్చేసిన చంద్రబాబుకు ఏక్‌నాథ్ షిండే ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. చంద్రబాబు భేటీకి సంబంధించిన ఫోటోలను మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే ఎక్స్ వేదికగా షేర్ చేసుకున్నారు. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడం ద్వారా రెండు రాష్ట్రాల అభివృద్ధిని ఎలా సాధించవచ్చనే దానిపై ప్రధాన చర్చ జరిగిందని ఏక్‌నాథ్ షిండే తెలిపారు. ఈ భేటీలో కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మహారాష్ట్ర పీడబ్ల్యూడీ మంత్రి దాదా భుసే, శిందే తనయుడు, ఎంపీ శ్రీకాంత్ షిండే ఉన్నారు. ఇరువురు ముఖ్యమంత్రుల మధ్.య దాదాపు అరగంట పాటు చర్చలు జరిగినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ రంగంలో అవకాశాల విస్తరణ అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది.

## బీజేపీ అధ్యక్షుడిగా జేపీ నడ్డా కొనసాగింపు..!



న్యూఢిల్లీ,: బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డాను ఈ ఏడాది చివర వరకు కొనసాగించే అవకాశాలున్నాయి. దీంతో కొత్త సంవత్సరంలో కాస్త అటు ఇటుగా కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. అసలు అయితే జేపీ నడ్డా పార్టీ అధ్యక్ష పదవి గతంలోనే పూర్తయింది. అయితే 2024, జూన్ వరకు ఆయన పదవి కాలాన్నీ పొడిగించారు. దీనిని మళ్లీ పొడిగించనున్నారని సమాచారం. గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన జేపీ నడ్డాను.. ఆ సభలో బీజేపీ పక్ష నేతగా నియమించారు. అలాగే మోదీ కేబినెట్‌లో ఆరోగ్య, రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ మంత్రిగా ఆయనకు కీలక భాద్యతలు కట్టబెట్టారు. ఇక ఆగస్ట్ 1వ తేదీ నుంచి బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎన్నిక కోసం ప్రక్రియ ప్రారంభం కానుంది. అందులోభాగంగా జిల్లా, రాష్ట్ర యూనిట్లలో పార్టీ బలోపేతం కోసం సభ్యత్వ నమోదు ప్రక్రియ మొదలవుతుంది. అది సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుంది. అనంతరం సెప్టెంబర్ 16 నుంచి సెప్టెంబర్ 30 వరకు క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రచారం నడుస్తుంది. ఆ తర్వాత క్రియాశీల సభ్యత్వ నమోదు పరిశీలన అక్టోబర్ 1 నుంచి 15 వరకు సాగనుంది. మరోవైపు భారతీయ జనతా పార్టీ నిబంధనల ప్రకారం.. పార్టీలోని ప్రతి ఒక్కరు 9 ఏళ్లకొక్కసారి సభ్యత్వ నమోదును రెన్యువల్ చేయించుకోవాల్సి ఉంటుంది. దీంతో ప్రధాని మోదీతోపాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు మొదలుకొని ప్రతి ఒక్కరు తమ తమ సభ్యత్వ నమోదును రెన్యువల్ చేయించుకోనున్నారు. ఇక నవంబర్ 1 నుంచి నవంబర్ 15వ తేదీ వరకు మండల ప్రెసిడెంట్ల ఎన్నికలను నిర్వహించనుంది. ఆ తర్వాత నవంబర్ 16 నుంచి 30వ తేదీ వరకు జిల్లా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నారు. అలా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన వారంతా పార్టీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు. అంటే డిసెంబర్ 1వ తేదీ అనంతరం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఇంకోవైపు సెప్టెంబర్‌లో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అనంతరం ఈ ఏడాది చివర లేకుంటే వచ్చే ఏడాది తొలినాళ్లలో మహారాష్ట్ర, ఝార?ండ్, హరియాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఎన్నికల పూర్తయ్యే వరకు బీజేపీ అధ్యక్షుడిగా జేపీ నడ్డానే కొనసాగనున్నారనేది సుస్పష్టమైంది.

## ఉద్యోగాల కల్పనపై మరోసారి ప్రధాని 'అబద్ధాల వల '



న్యూఢిల్లీ : ఉద్యోగాలు కల్పనపై ప్రధాని మోడీ మరోసారి ' అబద్ధాల వల ' అల్లుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే ఆదివారం ధ్వజమెత్తారు. 2023-24లో భారతదేశం దాదాపు 4.7 కోట్ల ఉద్యోగాలను కల్పించిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నివేదికను ప్రస్తావిస్తూ.. నిరుద్యోగంపై బూటకపు కథనాలను వ్యాప్తి చేసేవారిని ఈ నివేదిక మాటలాడకుండా చేసిందని ప్రధాని మోడీ ప్రకటించిన సంగతి తెలిసిందే. నాలుగేళ్లలో 8కోట్ల ఉద్యోగాలను కల్పించామన్న ప్రధాని మోడీ ప్రకటనపై ఖర్గే పైవిధంగా స్పందించారు. "నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజన్సీ (ఎన్‌ఆర్‌ఎ)ని ప్రకటించేటపుడు మీరు ఏమి చెప్పారో ఇప్పుడు నేను మీకు గుర్తు చేయాలనుకుంటున్నాను. కోట్ల మంది యువకులకు ఎన్‌ఆర్‌ఎ ఓ వరం ఆగస్టు 2020లో మీరు చెప్పారు. ఈ సాధారణ అర్హత పరీక్ష బహుళ పరీక్షల అవసరాన్ని తొలగిస్తుంది, మరియు సమయం, వనరులను ఆదా చేసుంది. ఇది పారదర్శకతను కూడా పెంచుతుంది" అని ప్రధాని మోడీనుద్దేశించి ఖర్గే పేర్కొన్నారు. ప్రధాని మోడీకి మూడు ప్రశ్నలు సంధించారు. "నాలుగేళ్లలో ఎన్‌ఆర్‌ఐ ఒక్క పరీక్ష కూడా ఎందుకు నిర్వహించలేదు. కేటాయించిన రూ.1,517 కోట్ల నిధుల్లో కేవలం రూ. 58 కోట్లే ఎందుకు ఖర్చు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకం కోసం ఎన్‌ఆర్‌ఐ ఏర్పాటు చేశారు. ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి మరియు ఇడబ్ల్యుఎస్ వర్గాల యువకుల రిజర్వేషన్ హక్కులను కాలరాయడానికి ఉద్దేశపూర్వకంగా పనిచేయకుండా ఉంచారా" అని ప్రధాని మోడీని నిలదీశారు. పోటీ పరీక్షల ప్రశ్నాపత్రం లీక్‌ల గురించి కూడా ప్రస్తావించారు. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) పరీక్షల్లో అక్రమాలకు నిలయంగా, పేపర్‌లీక్‌లకు వినియోగించబడింది. ఎన్‌ఆర్‌ఎ ఎటువంటి పరీక్షను నిర్వహించలేదు. విద్యావ్యవస్థను నాశనం చేసి యువత భవిష్యత్తును కూలదోయాలని బిజెపి- ఆర్‌ఎస్ఎస్ శపథం చేశాయి. ఎన్‌ఆర్‌ఎ సమస్యను గతంలో కూడా లేవనెత్తాం. కానీ మోడీ ప్రభుత్వం మోనం వీడనని ప్రతిజ్ఞ చేసిందని ఎద్దేవా చేశారు.

## మేడిగడ్డ ప్రాజెక్ట్ నుంచి నీళ్లు విడుదల చేయాలి



సిద్దిపేట : రాష్ట్ర ప్రభుత్వం పంతాలకు, పట్టింపులకు పోకుండా వెంటనే మేడిగడ్డ ప్రాజెక్ట్ నుంచి నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి. సాగునీటికి, తాగునీటికి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆషాఢం బోనాల సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.భక్తి శ్రద్ధలతో బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లలేక పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాజకీయాలను పక్కన పెట్టి రైతుల సంక్షేమం దృష్ట్యా సాగునీటి సమస్యలను పరిష్కరించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి కష్టం రాకుండా ఆదుకుందని పేర్కొన్నారు. అలాగే ఆలయ కమిటీ ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేసిందని ప్రశంసించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితి నెలకొంది. మహంకాళి అమ్మ దయతో మంచి వర్షాలు పడాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# వంతెనలా.. పిచ్చుక గూళ్లా!



శతాబ్దాల కాలం నాడు రాజులు కట్టించిన కోటలు, దేవాలయాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా మనకు దర్శనమిస్తున్నాయి. ఆంగ్లేయుల పాలనలో నిర్మితమైన వంతెనలు అనేకం ఇప్పటికీ భద్రంగానే ఉన్నాయి. కానీ ఈ మధ్య పనులు పూర్తికాని వంతెన(బ్రిడ్జి)లు, ప్రారంభానికి సిద్ధమైన వంతెనలు, కొన్నాళ్ల క్రితం వినియోగంలోకి వచ్చినవి స్వల్ప కాలంలోనే పేక మేడల్లా.. పిచ్చుక గూళ్ల కంటే అధ్వాన్నంగా కూలిపోతున్న పరిస్థితి చూస్తుంటే.. పనిమంతుడు పందిరి వేస్తే కుక్క తోక తగిలి కూలిందట! అనే సామెతలా ఉంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా వినియోగంలోకి వచ్చాక కూడా ఈ దుస్థితి పదే పదే పునరావృతం అవుతుందంటే? సాంకేతిక పరిజ్ఞాన లోపమా! అవినీతి చీడపీడా!! ఏదేమైనా ఇది దేశానికి తల వంపుగా మారుతుంది.

### పేకమేడల్లా కులడానికి కారణం..

బిహార్ రాష్ట్రంలో వరుసగా పేకమేడల్లా పడిపోతున్న వంతెనలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. నిర్మాణ నాణ్యతపై తీవ్ర స్థాయిలో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. అయితే, నిర్మాణ సంస్థలు మాత్రం దీనికి ఇసుక తవ్వకాలు, నాణ్యతా లోపం కారణం అంటున్నారు. నదులపై వంతెనలు నిర్మించాక ప్రయాణం మార్గం దగ్గరై, కాలం ఆదా అవుతుంది. కానీ ఈ మధ్య వరుసగా హఠాత్తుగా కూలుతున్న వంతెనలను చూశాక, ఇప్పుడు ప్రజలు వంతెనని ఎక్కాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. ఇది బిహార్ రాష్ట్రంలోనే కాదు, కీలక మౌలిక సదుపాయాల విషయంలో దేశమంతా ఇదే అరాచకం 3 పువ్వులు 6 కాయలుగా వర్ధిల్లుతుంది. వాస్తవంగా నాణ్యంగా నిర్మాణం చేపట్టే పనిమంతులకు మన దేశాలు లోటు లేదు. ముఖ్యంగా వంతెనలు, ఫ్లైఓవర్లు వంటివి తరచూ పేకమెడల్లా కూలడానికి కారణం పాలకులు, అధికారులు, కాంట్రాక్టర్ల నడుమ పెనవేసుకుపోయిన చీకటి బంధాలు సామాన్య జనానికి యమపాశాలవుతున్నాయి. అక్రమాలలో ఆరితేరిన అవినీతి బృందాలు నాసిరకం పనులతో వందల కోట్లు ప్రజా ధనాన్ని తుడిచిపెట్టుకుపోతున్నారు.

### మనదేశంలోనే ఎందుకిలా..?

న్యూఢిల్లీలోని సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో బ్రిడ్జ్ ఇంజనీరింగ్ స్ట్రక్చర్ విభాగానికి చెందిన చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ రాజీవ్ కుమార్ గార్గ బృందం మన దేశంలో వంతెన(బ్రిడ్జి)లు కూలిపోతున్న వైనంపై కొంత కాలంగా అధ్యయనం చేస్తున్నారు. ఆ బృందం వంతెనలకు సమీపంలో ఉన్న నదుల్లో ఇసుకను విపరీతంగా తవ్వి తీయడం వల్ల వంతెన పునాదులు బలహీనపడుతున్నాయని, దానికి తోడు నిర్మాణ సమయంలో వినియోగించే మెటల్, ఇసుక, సిమెంట్ నాణ్యత లేకపోవడం వల్ల కూడా వంతెనలు కూలుతున్నాయని తేల్చారు. అంతేకాక ప్రాథమికంగా వంతెన నిర్మాణానికి ఇచ్చే డిజైన్‌కు, కట్టేటప్పుడు ఉన్న డిజైన్‌కు వ్యత్యాసాలు కూడా ఇందుకు కారణమని చెబుతున్నారు. దేశవ్యాప్తంగా 1977 తర్వాత 40 ఏళ్లలో 2130 వంతెనలు కూలిపోయాయి. 2020-22 మధ్యకాలంలో జాతీయ రహదారుల మీద సగటున నెలకు ఒక బ్రిడ్జి చొప్పున కూలిపోయిందని కేంద్రమే మొన్న డిసెంబర్‌లో రాజ్యసభలో వెల్లడించింది. ఇటువంటి వార్తలు వినడమే తప్ప ఆయా నిర్మాణాల దుర్గతికి కారకులైన వారికి ఎప్పుడైనా శిక్షలు పడ్డాయా! ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావుడి చేయడం తప్ప, తర్వాత ఎక్కడిక్కడ సర్దుకుపోతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం. ఇలాంటి తప్పులు చేసేవారికి చైనా, వియత్నాం, ఇండోనేషియా వంటి దేశాల్లో మరణశిక్షలు విధిస్తుంటారు. కానీ మన దగ్గరేమో వారిని పాలకులను చేసి మన నెత్తిన కూర్చోబెట్టుకుంటాం. ఈ దౌర్భాగ్యమే అన్ని రకాల అక్రమాలకు కారణమని భావిస్తున్నారు. ఈ రాజకీయ అవినీతిని పెంచిపోసినంత కాలం మన దేశం అభివృద్ధి చెందదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బీసీల రిజర్వేషన్లు ప్రకటించాల్సిందే!



మన భారతదేశంలో ఉన్న దాదాపు 2600 బీసీ కులాల్లో.. స్వాతంత్ర్యం వచ్చిన ఈ 78 సంవత్సరాలలో కేవలం 65 కులాలు మాత్రమే పార్లమెంటు, అసెంబ్లీలో అడుగుపెట్టాయి. విచిత్రంగా దేశ జనాభాలో బీసీలు 56%కి పైగా ఉన్నప్పటికి పార్లమెంటులో బీసీల బలం 15% కూడా లేకపోవడం గమనార్హం. మొత్తం దేశంలోని 16 రాష్ట్రాల నుంచి ఒక్క బీసీ ఎంపీ కూడా లేకపోవడం సిగ్గుచేటు. 10 శాతం జనాభా గల ఉన్నత వర్గాలకు 10% రిజర్వేషన్లు, దేశ సంపదలో 85-90 శాతం సంపద వీరి చేతుల్లోనే ఉంది. 56 శాతం జనాభా గల బీసీల చేతిలో మాత్రం 5 శాతం కూడా లేదు. ప్రధాన పార్టీలు మొదటి నుంచి వెనుకబడిన తరగతుల కోసం కొన్ని సంక్షేమ పథకాలు ఇవ్వడం, విద్య, ఉద్యోగాలలో బొటాబొటి రిజర్వేషన్లు కల్పించడం, కొందరు బీసీ నేతలకు కొన్ని అప్రధానమైన శాఖలు ఇచ్చి తమ ప్రచారానికి వాడుకుని వదిలేయడం మినహా పెద్దగా ఒరిగిందేమి లేదు. ఇలాంటి జిమ్మిక్కులు 56% ఉన్న బీసీల వెనుకబాటుతనాన్ని కానీ , సమస్యలను కానీ ఏమాత్రం పరిష్కరించలేక పోతున్నాయి. రాజ్యాంగంలో బీసీ కులాల రక్షణకు, అభివృద్ధికి సంబంధించి అనేక ప్రొవిజన్స్, ఆర్టికల్స్ ఉన్నప్పటికీ వాటిని అమలు చేసే ప్రభుత్వాలు తూతూ మంత్రంగా మాటల్లో చెప్పి, చేతల్లో చూపించక పోవడం దేనికి సంకేతమో బీసీ నేతలు అందరూ కలిసి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది.

### అనాదిగా వివక్ష - అసమానతలు

అనాదిగా విద్య, ఆర్థిక, రాజకీయ శక్తి, సామాజిక సాంస్కృతిక స్థితి రాజకీయ హోదా వంటి అన్ని రంగాలలో బీసీలు వివక్షకు గురవుతుండగా, 10 శాతం గల ఉన్నత వర్గాల చేతిలో మాత్రం గుత్తాధిపత్యం, అధికారం ఉంది. అందుకే రాజకీయ సీట్ల రిజర్వేషన్లు బీసీలకు ఆత్మ గౌరవానికి, అధికారానికి ప్రవేశ ద్వారం. వెనుకబడిన తరగతులకు చట్టసభలు, ప్రభుత్వ యంత్రాంగంలో రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేయడమంటే అధికార హోదాను అనుభవించడం కోసం కాదు. సమాజంలో వారి దీర్ఘకాల వాటాను కలిగి ఉండటం, అణగారిన తరగతుల న్యాయ చట్టాల నిర్ణయంలో పాల్గొనడం, సహజ న్యాయ సూత్రాలకు అనుగుణమైన మెజారిటీ ప్రజల ఆశలను, ఆశయాలను, ప్రాథమిక హక్కులను గౌరవించడమే నన్నమాట.

### ఈ అంశంపై రాజ్యాంగ సవరణ చెయ్యరా

భారత రాజ్యాంగం నేటి వరకు 121 సార్లకు పైగా సవరించబడింది. కానీ జనాభాలో 56% ఉన్న వెనుకబడిన తరగతులకు విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రయోజనాలను అందించడానికి కనీసం ఒక్కసారైనా రాజ్యాంగ సవరణకు నోచుకోలేకపోవడం అత్యంత బాధాకరం. వెనుకబడిన తరగతులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించకపోతే, వారు అభివృద్ధి చెందలేరు. వారికి సహజ న్యాయాన్ని కూడా అందించలేరు. కేవలం బీసీల కులగణనలు మాత్రమే కాదు.. దేశంలో ఉన్నటువంటి అన్ని కులాల కులగణనలు చేసి తీరాలి. కొన్ని రాష్ట్రాలు బీసీల సంక్షేమం కోసం కులగణనలు జరిపినప్పటికీ, ఆ కులాల జనాభా ప్రాతిపదికగా ఆ రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచినప్పటికీ సుప్రీంకోర్టులు కొట్టివేయడం చాలా బాధాకరం. దానికి కారణం మన రాజ్యాంగంలో రాజ్యాంగ సవరణలు చేయలేకపోవడమే.. రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు మాత్రమే బీసీ కులాలకు సరియైన న్యాయం చేయగలవు.

### రాజ్యాంగ సవరణ సంక్లిష్టమా

'కులగణన చాలా సంక్లిష్టమైన ప్రక్రియ అని, అది ఆచరణలో సాధ్యం కాదని కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు వితండవాదం చేస్తున్నాయి..1931లో బ్రిటీష వారు జరిపిన జనగణనలో దేశంలో 4,147 కులాలున్నట్లు తెలిపింది. భారత్ రాజ్యాంగంలోని 15(4)(5), 16(4)(5) ప్రకారం వెనుకబడిన కులాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలని ఉంది. అలాగే రాజ్యాంగంలోని 243 %ణ-(6), 243ు%-6 ప్రకారం స్థానిక సంస్థల్లో వెనుకబడిన రిజర్వేషన్లు కల్పించాలని స్పష్టంగా ఉంది. ప్రస్తుతం కేంద్రంలో తన దగ్గర ఉన్న ఓబీసీ జాబితాలో 2,642 కులాలున్నాయి. రాష్ట్రాల జాబితాలో 2,892 బీసీ కులాలున్నాయి. 2011లో జరిగిన జనగణనలో ఎస్సీలు 1,234 కులాలు, ఎస్టీలు 698 కులాలు ఉన్నట్లు తేల్చారు.. కానీ బీసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి సిఫార్సులు చేయాలంటే జనాభా లెక్కలు కావాలి కదా. పైగా ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు, రిజర్వేషన్లకు, పరిపాలనా సౌలభ్యం కోసం కులాల వారి లెక్కలు ఎంతగానో ఉపయోగపడతాయి.

### ఉచితాలు ఆకలి చావులను తగ్గించగలవా

అనేక రాష్ట్రాల్లో అనేక ఉచితాలు, సబ్సిడీ కార్యక్రమాలు అందుబాటులో ఉన్నప్పటికీ వెనుకబడిన తరగతుల ఆకలి మరణాలు తగ్గకపోగా, విద్య, వైద్య పరంగా సేవలు సరిగ్గా అందడం లేదు. పేదవాని ఆర్థిక వృద్ధికి ఉచితాలు తాత్కాలికంగా కొంత కాలం పాటు సహాయకారిగా ఉండగలేవేమో కానీ, వెనుకబడ్డ తరగతుల ప్రజల కష్టాలను, కన్నీళ్లను శాశ్వతంగా తుడువ లేవు... తగ్గించలేవు ఇకనైనా కేంద్రం, రాష్ట్రాలు ఉపాధి అవకాశాలను సృష్టించాలి. ఓట్ల కోసం అనవసర ఉచితాల వైపు అడుగులు వేయకుండా, వెనుకబడిన తరగతులకు అవసరమైన రాజ్యాంగబద్ధమైన కులగణనతో పాటు, రాజ్యాంగ బద్దమైన రిజర్వేషన్ల కోసం, భారత రాజ్యాంగానికి, సత్వరంగా రాజ్యాంగ సవరణ చేసి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ప్రకటించేంతవరకు ఈ బీసీల పోరాటం ఆగదు... ఆగబోదు... దాన్ని సాధించేందుకు అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల బిల్లులు పెట్టి, ప్రజా ప్రభుత్వాలు తమ నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపేది ఎప్పుడు




రైతాంగ సాయుధ పోరాటం, భూదానోద్యమం లాంటి గొప్ప చరిత్ర గల తెలంగాణలో కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్టు అనే చందంగా భూ సమస్యలు కేసీఆర్ మానస పుత్రిక ధరణి పోర్టల్ ద్వారా పెరిగాయి.దొరలు, భూస్వాముల గడీలు, పటేల్ పట్వారీ వ్యవస్థ నుండి విముక్తి పొందిన తెలంగాణలో ధరణి పోర్టల్ రైతుల సమస్యలను తీర్చలేదు. నీళ్లు - నిధులు - నియామకాలు అనే నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నిజాయితీగా పాలించాల్సిన పాలకులు ధరణి పోర్టల్ ద్వారా భూ కుంభకోణాలకు తెర లేపారు. ధరణిని నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ (%చీ×జ%) లాంటి ప్రభుత్వ వెబ్సైట్‌లను నడిపే వాటికి కాకుండా దూడూ బసవన్నలా తలూపే ప్రైవేట్ కంపెనీ చేతికి ధరణి పోర్టల్‌ను అప్పజెప్పారు. నమస్తే తెలంగాణలో ధర్మగంట పేరుతో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (వీఆర్‌ఓ)లకు అవినీతి అధికారులు అని ముద్ర వేసి రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేసి గ్రామాల్లో ప్రజలకు దూరం చేశారు. 2018లో ల్యాండ్ రికార్డు అప్డేట్ ప్రోగ్రామ్ ద్వారా అనేక అక్రమాలకు తెరలేపి కబ్జాదారుని కాలం ఎత్తివేసి ల్యాండ్ సీలింగ్ చట్టం లాంటి అనేక భూ చట్టాలను తుంగలో తొక్కి తెలంగాణ రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదార్ పాస్ బుక్ చట్టం 2020 తీసుకొచ్చి దొరలకు, భూస్వాములకు మళ్లీ వేల ఎకరాలు పట్టా పాస్‌బుక్‌లు ఇచ్చి అమాయక రైతుల వేల ఎకరాల అసైన్డ్ భూములు కొల్లగొట్టారు. అలా అక్రమంగా కొల్లగొట్టిన భూములను సక్రమం చేయడానికి అదనంగా రైతుబంధు పేరున హక్కులు కల్పించారు. తెలంగాణలో నిజాం సర్వే చేసిన భూములే ఇప్పటికీ ఆధారాలు కాబట్టి మళ్ళీ సమగ్ర భూ సర్వే చేసి గెట్టు పంచాయతీ లేకుండా చేస్తా అని చెప్పినవారు డిజిటల్ ల్యాండ్ సర్వేను అటక ఎక్కించారు.

### ఆ మాటే ప్రభుత్వాన్ని కూల్చేసింది

ధరణి పోర్టల్ వలన అనేక సమస్యలు పెరిగాయి ఉదాహరణ విస్తీర్ణంలో తేడా, సర్వే నంబర్ మిస్సింగ్ వంటివి. ఇలాంటి తప్పుల వలన ఉన్న విస్తీర్ణం కంటే రికార్డులలో విస్తీర్ణం పెరిగింది. లేఔట్లు చేసిన భూములు కూడా మళ్లీ వ్యవసాయ భూములుగా మారాయి. లేఅవుట్లకు కూడా రైతుబంధు ఇప్పించి అనేక వివాదాలకు ఆజ్యం పోసిన ఘనత ధరణి పోర్టల్‌ది. భూ సంస్కరణలలో భాగంగా భూ రికార్డుల సాంకేతికత ఆహ్వానించదగ్గదే కానీ 33 రకాల లోపభూయిష్టమైన మాడ్యూల్స్ ద్వారా రైతులను తహసీల్దార్ కార్యాలయాల నుండి కలెక్టర్ కార్యాలయం, సీసీఎల్ఏ వరకు చెప్పులు అరిగేలా తిరిగినా సమస్యలు పరిష్కారం కాకుండా రైతులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పెట్టిన ఘనత ధరణి పోర్టల్‌ది. గతంలో రేవంత్ రెడ్డి 'మేము అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతాము, సమగ్ర భూ సర్వే చేసి గెట్టు పంచాయతీ లేని తెలంగాణ నిర్మిస్తాం' అనడం కొంత మానసికంగా ఊరట కలిగించింది. ఆ మాటనే ఓట్ల రూపంలో గత ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపి కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేలా తోడ్పడింది.

### ధరణి కమిటీ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రభుత్వం కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కోదండ రెడ్డి ఆధ్వర్యంలో భూ చట్టాల న్యాయ నిపుణులు భూమి సునీల్, కేసీఆర్ మానస పుత్రిక ధరణి పోర్టల్ తప్పుల తడక అని వ్యతిరేకించిన ఏకైక రెవెన్యూ అధికారి తహసీల్దార్ లచ్చిరెడ్డి, రెవిన్యూ చట్టాల నిపుణుల ఆధ్వర్యంలో ధరణి పోర్టల్‌కు శస్త్ర చికిత్స చేసే బాధ్యత అప్పగించారు. ఈ కమిటీ అనేక సూచనలు చేసినా ఇప్పటివరకు భూ సమస్యల పరిష్కారంలో ఆశించినంత ఫలితాలు రావడం లేదు. దానికి కారణం గత ప్రభుత్వం తెచ్చిన తలా తోక లేని కొత్త రెవెన్యూ చట్టమే. అభివృద్ధి చెందిన దేశాలలో అమలవుతున్న, కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ సూచించిన టైటిల్ గ్యారంటీ లాంటి చట్టం తెచ్చి ఉంటే తెలంగాణలో ఇన్ని సమస్యలు ఉండేవి కావు అని భూ చట్టాల న్యాయ నిపుణుల అభిప్రాయం.

### ధరణి పోర్టల్‌పై ప్రజాగ్రహం

అందుకే ప్రస్తుతం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ముఖ్యంగా రైతులు ఈ ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో ఎప్పుడు కలుపుతారు అని ఎదురుచూస్తున్నారు. సమగ్ర భూ సర్వే చేసి పటిష్టమైన రెవెన్యూ చట్టం తీసుకొచ్చి 2014 జూన్ 2కి ముందు ఉన్న ప్రభుత్వ భూములు (నోషన్ ఖాతా, అసైన్డ్), సాదా బై నామ సమస్యలు, GO 59 రెగ్యులరైజేషన్ ద్వారా అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూముల పరిరక్షణతోపాటు రెవెన్యూ వ్యవస్థకు పునర్వైభవం తెచ్చి భూ సమస్య లేని తెలంగాణ రాష్ట్రంగా మొత్తం దేశంలో 28 రాష్ట్రాలకు ఒకవైపు రైతుల భూములు ఇంకోవైపు ప్రభుత్వ భూములు భద్రంగా ఉండే ఆదర్శ తెలంగాణను నిర్మిస్తారని ప్రస్తుత ప్రభుత్వంపై అనేక ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వ చర్యలు కూడా ఆ దిశగా ఉంటాయని ఆశిస్తున్నారు.

## అభిషేక్ శర్మ ఖాతాలో అరుదైన రికార్డు.. తొలి భారత క్రికెటర్



జింబాబ్వేతో జరుగుతోన్న ఐదు టీ20 సిరీస్‌ను భారత యువ జట్టు.. మరో మ్యాచ్ మిగిలివుండగానే చేజిక్కించుకుంది. శనివారం(జులై 13) జరిగిన నాలుగో టీ20లో గిల్ సేన.. ఆతిథ్య జింబాబ్వేను చిత్తు చిత్తుగా ఓడించింది. తొలుత జింబాబ్వే 152 పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని భారత ఓపెనింగ్ ద్వయం శుభ్‌మన్ గిల్ (58), యశస్వి జైస్వాల్ (93) ఆడుతూ పాడుతూ చేధించారు. 15.2 ఓవర్లలోనే ఛేదించి.. భారీ విజయాన్ని అందుకున్నారు. ఈ మ్యాచ్ ద్వారా యువ క్రికెటర్ అభిషేక్ శర్మ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ సిరీస్‌తో భారత జట్టు తరుపున అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన అభిషేక్ శర్మ ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నాడు. తొలి మ్యాచ్‌లో విఫలమైనప్పటకి ఆ తర్వాత మ్యాచ్‌లోనే విధ్వంసకర సెంచరీతో మెరిశాడు. 47 బంతుల్లోనే వంద మార్క్ చేరుకొని ఔరా అనిపించాడు. అనంతరం మూడో టీ20లో 10 పరుగులకు ఔటవ్వగా.. నాలుగో టీ20లో బ్యాటింగ్ చేసే అవకాశమే రాలేదు. అయితే, బ్యాటింగ్ చేసే ఛాన్స్ రానప్పటకీ.. బౌలింగ్‌లో తన మార్క్ చూపించాడు. 3 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 20 పరుగులిచ్చాడు. అంతేకాదు, ఓ వికెట్ పడగొట్టాడు. తద్వారా ఓ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఓ టీ20 సిరీస్‌లో సెంచరీతో పాటు వికెట్ సాధించిన తొలి భారత ఆటగాడిగా అభిషేక్ చరిత్రల్లోకెక్కాడు. ఇప్పటివరకూ అంతర్జాతీయ టీ20 సిరీస్‌లో ఏ భారత క్రికెటర్ ఈ ఘనత సాధించలేదు. అయితే, టెస్టుల్లో లాలా అమర్‌నాథ్ (1933), వన్డేల్లో కపిల్ దేవ్ (1983) ఈ ఘనత సాధించారు.

## అతన్ని కెప్టెన్ చేసిందే నేను: సౌరవ్ గంగూలీ



టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా విజేతగా నిలవడంతో దేశమంతా సంబరాలు చేసుకున్నారని, రోహిత్ శర్మను కెప్టెన్‌గా చేసిన తనను మాత్రం అందరూ మర్చిపోయారని బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ అన్నాడు. రోహిత్‌ను కెప్టెన్‌గా నియమించినప్పుడు తనను చాలా మంది విమర్శించారని, అతని సారథ్యంలో టీమిండియా ప్రపంచకప్ గెలిస్తే మాత్రం ఎవరూ తనను గుర్తించడం లేదని తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2021లో టీమిండియా ఘోర పరాజయం అనంతరం పొట్టి ఫార్మాట్ సారథ్యానికి విరాట్ కోహ్లీ గుడ్ బై చెప్పగా.. వన్డే ఫార్మాట్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి కూడా అతన్ని బీసీసీఐ తప్పించింది. అప్పట్లో ఈ వ్యవహారంపై తీవ్ర దుమారం రేగింది. తనకు కనీస సమాచారం ఇవ్వకుండా ఈ నిర్ణయం తీసుకున్నారని విరాట్ కోహ్లీ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశాడు. అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీపై మండిపడ్డాడు. విరాట్ కోహ్లీని ఒప్పించే ఈ నిర్ణయం తీసుకున్నానని సౌరవ్ గంగూలీ మీడియాకు తెలియజేయగా.. విరాట్ కోహ్లీ అసలు విషయాన్ని బయటపెట్టాడు. ఉద్దేశపూర్వకంగానే విరాట్ కోహ్లీని సారథ్య బాధ్యతల నుంచి తప్పించారనే ప్రచారం అప్పట్లో జోరుగా సాగింది. ఈ వ్యవహారంతో ఇప్పటికీ సౌరవ్ గంగూలీ, విరాట్ కోహ్లీ మాట్లాడుకోవడం లేదు. రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా డబ్ల్యూటీసీ 2023 ఫైనల్‌తో పాటు వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో ఓటమిపాలైంది. టీ20 ప్రపంచకప్ 2022లో సెమీస్‌లోనే వెనుదిరిగింది. టీ20 ప్రపంచకప్ 2024లో మాత్రం విజేతగా నిలిచింది. ఈ క్రమంలోనే రోహిత్ శర్మను కెప్టెన్ చేసిన క్రెడిట్ తనదేనని గంగూలీ గుర్తు చేశాడు. 'నేను రోహిత్ శర్మను కెప్టెన్‌గా ఎంపికచేసినప్పుడు అందరూ నన్ను విమర్శించారు. ఇప్పుడు అతని సారథ్యంలోనే భారత్ టీ20 ప్రపంచకప్ గెలిచింది. దాంతో అందరూ నన్ను విమర్శించడం మానేశారు. ఆ విషయాన్నే పూర్తిగా మరిచిపోయారు. రోహిత్ శర్మను టీమిండియా కెప్టెన్‌గా నియమించింది నేనే'అని సౌరవ్ గంగూలీ చెప్పుకొచ్చాడు.

## ధోనీకి నో ఛాన్స్.. యువరాజ్ సింగ్ ఆల్‌టైమ్ ఎలెవన్ ఇదే!



టీమిండియా మాజీ ఆల్‌రౌండర్, ప్రపంచకప్ విజేత యువరాజ్ సింగ్ ఆల్‌టైమ్ ఎలెవన్‌ను ప్రకటించాడు. ఆశ్చర్యకరంగా ఈ జట్టులో దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీని పక్కనపెట్టాడు. ప్రపంచంలోనే మూడు ఐసీసీ టైటిళ్లు గెలిచిన ఏకైక కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ. అలాంటి దిగ్గజ కెప్టెన్‌కు యువరాజ్ సింగ్ తన జట్టులో చోటివ్వలేదు. భారత్ నుంచి సచిన్ టెండూల్కర్‌తో పాటు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఎంపిక చేసిన యువ రాజ్ సింగ్ ఒక్క భారత బౌలర్‌కు అవకాశం ఇవ్వలేదు. 1983 ప్రపంచకప్ విజేత కపిల్ దేవ్ పేరును కూడా విస్మరించాడు. యువరాజ్ సింగ్ ఆల్‌టైమ్ ఎలెవన్ అని చెప్పినా.. తన తరం ఆటగాళ్లనే ఎక్కువగా ఎంపిక చేశాడు. సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్‌లను ఓపెనర్‌గా ఎంపిక చేసిన యువరాజ్ సింగ్.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను 3,4వ స్థానాల్లో తీసుకున్నాడు. ఏబీ డివిలియర్స్, ఆడమ్ గిల్‌క్రిస్ట్‌లను ఫినిషర్లుగా ఎంపిక చేసిన యూవీ.. దివంగత స్పిన్నర్ షేన్ వార్న్, ముత్తయ్య మురళీదరణ్‌లను స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా ఎంచుకున్నాడు. మెక్‌గ్రాత్, వసీం అక్రమ్, ఆండ్రూ ఫ్లింటాఫ్‌లను పేసర్లుగా ఎంపిక చేశాడు. ధోనీతో ఉన్న విభేదాల నేపథ్యంలోనే యువరాజ్ సింగ్ అతన్ని ఎంపిక చేయలేదని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. యువరాజ్ సింగ్ సైతం ఓ ఇంటర్వ్యూలో ధోనీతో తనకు స్నేహితుడు కాదని చెప్పాడు. తాము సహచర ఆటగాళ్లం మాత్రమేనని స్పష్టం చేశాడు. 'ధోనీ కెప్టెన్‌గా ఉన్నప్పుడు నేను వైస్ కెప్టెన్. నేను జట్టులోకి వచ్చినదాని ప్రకారం అతను నా కంటే నాలుగేళ్లు జూనియర్. కెప్టెన్, వైస్ కెప్టెన్ల మధ్య బేధాభిప్రాయాలు ఉండటం సహజం. కొన్నిసార్లు అతను తీసుకునే నిర్ణయాలు నాకు నచ్చకపోవచ్చు. మరికొన్ని సార్లు నా నిర్ణయాలు అతనికి నచ్చకపోవచ్చు. ఇది ప్రతీ జట్టులో జరిగేదే. సహచర ఆటగాడు బెస్ట్ ఫ్రెండ్ కావాల్సిన అవసరం లేదు. ఎవరి లైఫ్ స్టైల్ వారిది. జట్టులోని కొందరు మాత్రమే సన్నిహితంగా ఉంటారు. అందరూ బెస్ట్ ఫ్రెండ్స్ కావాల్సిన అవసరం లేదు. ఏ జట్టును తీసుకున్నా.. అందరూ ఫ్రెండ్స్‌గా ఉండరు. అయితే మైదానంలో దిగినప్పుడు మాత్రం ఈగోలను పక్కనపెట్టి దేశం కోసం ఆడాల్సి ఉంటుంది.'అని ఓ ఇంటర్వ్యూలో యువరాజ్ సింగ్ చెప్పుకొచ్చాడు. యువరాజ్ సింగ్ ఆల్‌టైమ్ ఎలెవన్: సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్, ఆడమ్ గిల్‌క్రిస్ట్, షేన్ వార్న్, ముత్తయ్య మురళీదరణ్, మెక్‌గ్రాత్, వసీం అక్రమ్, ఆండ్రూ ఫ్లింటాఫ్

## చెస్ ఒలింపియాడ్‌కు అర్జున్




చెన్నై: ఇండియా గ్రాండ్‌మాస్టర్, తెలంగాణకు చెందిన ఎరిగైసి అర్జున్ చెస్ ఒలింపియాడ్‌లో పోటీ పడనున్నాడు. సెప్టెంబర్‌లో హంగేరిలోని బుడాపెస్ట్ వేదికగా జరిగే ఈ టోర్నీలో పాల్గొనే ఇండియా మెన్స్, విమెన్స్ టీమ్స్‌ను ఆలిండియా చెస్ ఫెడరేషన్ (ఏఐసీఎఫ్) శనివారం ప్రకటించింది. మెన్స్‌లో అర్జున్‌తో పాటు ఏపీ ఆటగాడు పెంటేల హరికృష్ణ, డి. గుకేశ్, ఆర్. ప్రజ్ఞానంద, విదిత్ సంతోష్ ఉన్నారు. విమెన్స్ టీమ్‌లో ఏపీ అమ్మాయి ద్రోణవల్లి హారికతో పాటు ఆర్. వైశ్ణవి, దివ్య దేశ్‌ముఖ్, వంతిక అగర్వాల్, తానియా సచ్‌దేవ్‌కు చోటు దక్కింది. 2022లో బ్రాంజ్ మెడల్ నెగ్గిన టాప్ ప్లేయర్ కోనేరు హంపిని విమెన్స్ టీమ్‌ను తప్పించారు.

# శ్రీలంకతో సిరీస్ లో భారత్ కు జంట కెప్టెన్లు!

శ్రీలంకతో జరిగే వన్డే, టీ-20 సిరీస్ ల్లో పాల్గొనే భారతజట్లకు వేర్వేరు కెప్టెన్లు సారథ్యం వహించనున్నారు. ఈ మేరకు బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. గత కొద్దిమాసాలుగా ఏకనాయక సారథ్యంలో సాగిన భారత క్రికెట్ త్వరలో శ్రీలంకతో జరిగే వన్డే, టీ-20 సిరీస్ ల్లో మాత్రం వేర్వేరు కెప్టెన్లతో జోడు గుర్రాల స్వారీ చేయనుంది. ఇటీవలే అమెరికా- వెస్టిండీస్ క్రికెట్ బోర్డుల సంయుక్త ఆతిథ్యంలో ముగిసిన 2024 ఐసీసీ టీ-20 ప్రపంచకప్ వరకూ మూడు ఫార్మాట్లలోనూ భారత్ కు రోహిత్ శర్మే నాయకత్వం వహిస్తూ వచ్చాడు.

### ప్రపంచకప్ విజయం తరువాత.....

టీ-20 ప్రపంచకప్ లో భారత్ విజేతగా నిలిచిన రోజునే కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ధూమ్ ధామ్ టీ-20 ఫార్మాట్ నుంచి రిటైరవుతున్నట్లు ప్రకటించారు. అంతేకాదు..గత ఆరుమాసాలుగా తీరికలేకుండా సిరీస్ వెంట సిరీస్ ఆడుతూ వచ్చిన ఈ సీనియర్ దిగ్గజాలు ఎక్కువరోజులపాటు విశ్రాంతి తీసుకొంటూ తమకుటుంబంతో గడపాలని నిర్ణయించారు. శ్రీలంకతో జరిగే టీ-20, వన్డే సిరీస్ లకు సైతం తాము అందుబాటులో ఉండబోమని ప్రకటించడంతో...బీసీసీఐ ఎంపిక సంఘం రెండు ఫార్మాట్లకు వేర్వేరు కెప్టెన్లను ప్రకటించింది.

### హార్థిక్ పాండ్యా చేతిలో టీ-20 జట్టు పగ్గాలు...

శ్రీలంకతో జరిగే తీన్మార్ టీ-20 సిరీస్ లో పాల్గొనే భారతజట్టుకు ప్రపంచ మాజీ నంబర్ వన్ ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్యా నాయకత్వం వహించనున్నాడు. భారత్ ప్రపంచకప్ గెలుచుకోడంలో తనవంతు పాత్ర నిర్వర్తించిన హార్థిక్ ఆల్ రౌండర్ గా స్థాయికి తగ్గట్టుగా రాణించాడు. 6 ఇన్నింగ్స్ లో 144 పరుగులతో 48.00 సగటుతో 151.57 స్ట్రయిక్ రేట్ నమోదు చేశాడు.





మీడియం పేసర్ గా 11 వికెట్లు పడగొట్టడంతో పాటు 7.64 ఎకానమీతో 17.36 సగటు సాధించాడు. ఏడాది విరామం తరువాత తిరిగి భారత టీ-20 కెప్టెన్ గా తన ఇన్నింగ్స్ ను కొనసాగించనున్నాడు.

### వన్డేజట్టు కెప్టెన్ గా కెఎల్ రాహుల్...

టీ-20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోడంలో విఫలమైన వికెట్ కీపర్ బ్యాటర్ కెఎల్ రాహుల్...శ్రీలంకతో జరిగే వన్డే సిరీస్ లో పాల్గొనే భారతజట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ప్రధాన కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో లేకపోడంతో రాహుల్ కు వన్డే జట్టు నాయకత్వ బాధ్యతలు అప్పజెప్పినట్లు బీసీసీఐ తెలిపింది. ప్రతిభావంతుడైన బ్యాటర్ గా పేరున్న రాహుల్ శ్రీలంకతో సిరీస్ లో వికెట్ కీపర్ గా కూడా వ్యవహరించనున్నాడు. భారతజట్టు చీఫ్ కోచ్ గా రాహుల్ ద్రావిడ్ నుంచి బాధ్యతలు స్వీకరించిన గౌతం గంభీర్ ప్రస్థానం శ్రీలంక సిరీస్ తోనే ప్రారంభంకానుంది. మరికొద్ది మాసాలలో జరుగనున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ( మినీ ప్రపంచకప్ )కి సన్నాహాలలో భాగంగా భారతజట్టు శ్రీలంకతో సిరీస్ ఆడాలని నిర్ణయించింది. 2013 వన్డే మినీ ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత్ త్వరలో జరిగే చాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ శర్మ నాయకత్వంలో తన అదృష్టం పరీక్షించుకోనుంది.

# పారిస్ ఒలింపిక్స్ కు నలుగురు తెలుగమ్మాయిలు!

పారిస్ ఒలింపిక్స్ లో తొలిసారిగా నలుగురు తెలుగమ్మాయిలు పాల్గొనబోతున్నారు. 125 మంది సభ్యుల భారత బృందంలో ఆరుగురు తెలుగు రాష్ట్రాల క్రీడాకారులకు చోటు దక్కింది. ప్రపంచ క్రీడల పండుగ 2024- ఒలింపిక్స్ కు పారిస్ వేదికగా సన్నాహాలు పూర్తయ్యాయి. జూలై 26 నుంచి ఆగస్టు 11 వరకూ జరిగే ఈ క్రీడాసంరంభంలో 204 దేశాలకు చెందిన 10వేల మంది అథ్లెట్లు పాల్గొనబోతున్నారు. భారత్ నుంచి 125మందికి పైగా అథ్లెట్లు బరిలో నిలువనున్నారు.

### ఇద్దరు పురుషులు..నలుగురు మహిళలు!

వివిధ క్రీడాంశాలలో పాల్గొనటానికి అర్హత సాధించిన భారత అథ్లెట్లలో అరడజనుమంది తెలుగు రాష్ట్రాల అథ్లెట్లు ఉండటం విశేషం. పురుషుల, మహిళల బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ విభాగాలలో నలుగురు, బాక్సింగ్, అథ్లెటిక్స్ విభాగాలలో ఒక్కొక్కరు పోటీకి దిగబోతున్నారు. మొత్తం ఆరుగురు తెలుగు అథ్లెట్లలో నలుగురు ఏదో ఒక పతకంతో తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ లో మహారాష్ట్రకు చెందిన చిరాగ్ షెట్టితో జంటగా పోటీకి దిగబోతున్న సాత్విక్ సాయిరాజ్ పతకంతో తిరిగిరావడం ఖాయమని భావిస్తున్నారు. గత రెండేళ్లకాలంలో ప్రపంచ బ్యాడ్మింటన్ కాంస్యం, కామన్వెల్త్ గేమ్స్, ఆసియాక్రీడల బంగారు పతకాలతో పాటు ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ ను సతం సాధించిన సాత్విక్ సాయిరాజ్ జోడీ కాస్త అదృష్టంతో పాటు స్థాయికి తగ్గట్టుగా ఆడితే బంగారు పతకం సాధించడం ఏమాత్రం కష్టం కాబోదు. ప్రస్తుతం ప్రపంచ 3వ ర్యాంక్ జోడీగా ఉన్న సాత్విక్- చిరాగ్ ల జోడీ గత ఒలింపిక్స్ క్వార్టర్ ఫైనల్స్ చేరడంలో విఫలమయ్యారు.

### మూడో పతకానికి సింధు తహతహ....

ఒలింపిక్స్ బరిలో నిలవడం, పతకాలు సాధించడం తెలుగుతేజం పీవీ సింధుకు కొత్తేమీ కాదు. తన క్రీడాజీవితంలో చివరిసారి ఒలింపిక్స్ బరిలోకి దిగుతున్న సింధుకు 2016 రియో ఒలింపిక్స్ లో రజత, 2020 టోక్యో ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించిన ఘనత ఉంది. ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ లో రెండు పతకాలు సాధించిన తొలి, ఏకైక భారత మహిళగా నిలిచిన సింధు మరో పతకంతో తన ఒలింపిక్ ప్రస్థానానికి స్వస్తి పలకాలని ఆశపడుతోంది.


### స్వర్ణానికి నిఖత్ జరీన్ గురి...

మహిళల బాక్సింగ్ లో తెలంగాణా థండర్ బాక్సర్ నిఖత్ జరీన్ 50 కిలోల విభాగంలో స్వర్ణపతకం సాధించడం ఖాయమని భారత బృందం భావిస్తోంది. ఇప్పటికే రెండుసార్లు ప్రపంచ చాంపియన్ టైటిల్స్ సంపాదించిన నిఖత్ ప్రస్తుతం జర్మనీలోని సార్ బ్రూకెన్ శిక్షణ శిబిరంలో గత నెలరోజులుగా సాధన చేస్తోంది. ఒలింపిక్స్ పతకంతో తన జీవితాన్ని సార్ధకం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్న నిఖత్ ను ఏదో ఒక పతకం తప్పక సాధించే భారత అథ్లెట్లలో ఒకరిగా పరిగణిస్తున్నారు.









### ఒకే ఒక్క తెలుగు అథ్లెట్!

పారిస్ ఒలింపిక్స్ ట్రాక్ అండ్ ఫీల్డ్ అంశాలలో పాల్గొనే 28 మంది సభ్యుల భారతజట్టులో సాధించిన ఏకైక తెలుగు మహిళగా విశాఖరన్నర్ జ్యోతి యర్రాజీ రికార్డు నెలకొల్పింది. మహిళల 100 మీటర్ల హర్డల్స్ రేస్ లో భారత్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న తొలి మహిళా అథ్లెట్ గా జ్యోతి చరిత్ర సృష్టించనుంది. ఒలింపిక్స్ ట్రాక్ లోకి దిగుతున్న 11 మంది భారత మహిళా అథ్లెట్లలో 23 ఏళ్ల జ్యోతి యర్రాజీ సైతం ఒకరిగా నిలిచింది. ఉక్కునగరం విశాఖపట్నం నుంచి భారత ట్రాక్ అండ్ ఫీల్డ్ లోకి దూసుకొచ్చిన జ్యోతి తన ప్రపంచ ర్యాంకింగ్ ఆధారంగా పారిస్ ఒలింపిక్స్ లో పాల్గొనటానికి అర్హత సంపాదించింది. భువనేశ్వర్ లోని రిలయన్స్ అథ్లెటిక్స్ అకాడమీలో విదేశీ శిక్షకుల పర్యవేక్షణలో సాధన చేసిన జ్యోతికి పతకం అవకాశాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి.

### టేబుల్ టెన్నిస్ లో శ్రీజ ఆకుల...

భారత మహిళా టేబుల్ టెన్నిస్ లో అత్యుత్తమ ర్యాంకర్ గా నిలిచిన హైదరాబాదీ ప్లేయర్ శ్రీజ ఆకుల తొలిసారిగా పారిస్ ఒలింపిక్స్ లో పాల్గొనటానికి అర్హత సాధించడం ద్వారా గాల్లో తేలిపోతోంది. వ్యక్తిగత, టీమ్ అంశాలలో శ్రీజ తన అదృష్టం పరీక్షించుకోనుంది. ప్రపంచ టేబుల్ టెన్నిస్ సమాఖ్య తాజా ర్యాంకింగ్స్ ప్రకారం 24వ స్థానంలో నిలిచిన 25 ఏళ్ల శ్రీజకు గతంలోనే కామన్వెల్త్ గేమ్స్ లో మిక్సిడ్ డబుల్స్ లో బంగారు పతకం సాధించిన రికార్డు ఉంది. గత కొద్దిమాసాలుగా పలు అంతర్జాతీయ టోర్నీలలో పాల్గొని సంచలన విజయాలు సాధించిన శ్రీజ భారీఅంచనాలతో ఒలింపిక్స్ పతకం వేటకు పూర్తిస్థాయిలో సిద్ధమయ్యింది.

### శరత్ కమల్ కు అరుదైన గౌరవం...

పారిస్ వేదికగా జరిగే ఒలింపిక్స్ ప్రారంభవేడుకల్లో పాల్గొనే భారత బృందానికి పీవీ సింధుతో కలసి ఆచంట శరత్ కమల్ పతాకధారిగా వ్యవహరించనున్నాడు. 41 ఏళ్ల వయసులో ఈ అరుదైన గౌరవం దక్కించుకొన్నాడు.... తన క్రీడాజీవితంలో ఆఖరి ఒలింపిక్స్ లో పాల్గొంటున్న 41 ఏళ్ల శరత్ కమల్ కు ఒలింపిక్స్ లో పాల్గొనడం ఇది ఆరోసారి.పశ్చిమ గోదావరి జిల్లాలో జన్మించినా వృత్తిరీత్యా చెన్నైలో స్థిరపడిన శరత్ కమల్ కు గత రెండుదశాబ్దాలుగా భారత్ కు పలు అంతర్జాతీయ క్రీడల్లో ప్రాతినిధ్యం వహించిన ఘనమైన రికార్డు ఉంది.

### 2004 నుంచి 2024 వరకూ...

2004 ఏథెన్స్ ఒలింపిక్స్ కు తొలిసారిగా అర్హత సాధించిన శరత్.. గత రెండు దశాబ్దాలుగా 2008 బీజింగ్, 2016 రియో ఒలింపిక్స్, 2020 టోక్యో ఒలింపిక్స్ లో సైతం భారత్ కు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పుడు నాలుగు పదుల వయసులో పారిస్ ఒలింపిక్స్ లో పాల్గొనడం ద్వారా ఐదు వేర్వేరు ఒలింపిక్స్ లో పాల్గొన్న క్రీడాకారుడిగా అరుదైన గౌరవాన్ని దక్కించుకోబోతున్నాడు. పారిస్ ఒలింపిక్స్ లో పాల్గొనబోతున్న ఆరుగురు తెలుగు రాష్ట్రాల అథ్లెట్లు అత్యుత్తమంగా రాణించడం ద్వారా దేశానికి పతకాలు అందించడంతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలవాలన్న పట్టుదలతో ఉన్నారు.

# వింబుల్డన్ ఫైనల్లో కొండతో కూన ఢీ!

137వ వింబుల్డన్ పురుషుల సింగిల్స్ ఫైనల్లో ఓ ఆసక్తికరమైన పోరుకు రంగం సిద్ధమయ్యింది.టెన్నిస్ శిఖరం జోకోవిచ్ ను ఓ పసికూన ఢీకోనుంది. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన టెన్నిస్ గ్రాండ్ స్లామ్ టోర్నీ వింబుల్డన్ టైటిల్ సమరానికి కౌంట్ డౌన్ ప్రారంభమయ్యింది. లండన్ లోని ఆల్ -ఇంగ్లండ్ క్లబ్ సెంటర్ కోర్టు వేదికగా జరిగే ఫైనల్లో ఏడుసార్లు విజేత, రెండో సీడ్ నొవాక్ జోకోవిచ్ తో స్పానిష్ కుర్రాడు కార్లోస్ అల్ కరాజ్ అమీతుమీ తేల్చుకోనున్నాడు.

### 25వ గ్రాండ్ స్లామ్ టైటిల్ కు జోకో గురి....

గత 137 సంవత్సరాలుగా నిత్యనూతనంగా ఉంటూ వస్తున్న వింబుల్డన్ గ్రాస్ కోర్ట్ టెన్నిస్ లో సరికొత్త రికార్డు నెలకొల్పాలని సెర్బియన్ సూపర్ స్టార్ నొవాక్ జోకోవిచ్ తహతహలాడుతున్నాడు. రోజర్ ఫెదరర్ రిటైర్మెంట్, రాఫెల్ నడాల్ గాయాలతో వెనుకబడిపోడంతో...ఇప్పుడు 37 సంవత్సరాల జోకోవిచ్ మాత్రమే ప్రపంచ పురుషుల టెన్నిస్ కు పెద్దదిక్కుగా నిలిచాడు. తన కెరియర్ లో ఇప్పటికే 24 గ్రాండ్ స్లామ్ టైటిల్స్ తో సహా 7 వింబుల్డన్ ట్రోఫీలు నెగ్గిన జోకోవిచ్ రికార్డుస్థాయిలో 37వ గ్రాండ్ స్లామ్ ఫైనల్స్ చేరాడు. అంతేకాదు..పదోసారి వింబుల్డన్ ఫైనల్స్ కు అర్హత సంపాదించాడు.

### సెమీస్ లో వరుస సెట్ల విజయం...

ఇటాలియన్ ఆటగాడు లోరెంజో ముసెట్టీతో జరిగిన తొలిసెమీఫైనల్లో జోకోవిచ్ వరుస సెట్ల విజయం నమోదు చేశాడు. ఏకపక్షంగా సాగిన ఈ పోరులో జోకోవిచ్ 6-4, 7-6, 6-4తో విజేతగా నిలిచాడు. 25వ సీడ్ ముసెట్టీ తన కంటే 23 స్థానాల పైనున్న జోకోవిచ్ కు సరిజోడీ కాలేకపోయాడు. తొలిసెట్ ను 4-6తో చేజార్చుకొన్న ముసెట్టి..రెండోసెట్లో మాత్రం గట్టి పోటీ ఇచ్చాడు. చివరకు 6-7తో సెట్ ను చేజార్చుకొన్నాడు. ఆఖరి సెట్ ను జోకోవిచ్ 6-4తో నెగ్గడం ద్వారా ఫైనల్లో అడుగుపెట్టాడు. ఇప్పటి వరకూ వింబుల్డన్, యూఎస్ , ఫ్రెంచ్ ఓపెన్, అమెరికన్ ఓపెన్లలో 24 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన జోకో రికార్డుస్థాయిలో 25వ గ్రాండ్ స్లామ్ టైటిల్ కోసం ఎదురుచూస్తున్నాడు. వరుసగా ఆరో వింబుల్డన్ టైటిల్ తో డబుల్ హ్యాట్రిక్ సాధించాలన్న పట్టుదలతో ఉన్నాడు.



### జోకోవిచ్ కు అల్ కరాజ్ గండం...

రెండోసెమీఫైనల్లో స్పానిష్ పోట్లగిత్త, యంగ్ గన్, 3వ ర్యాంకర్ కార్లోస్ అల్ కరాజ్ నాలుగుసెట్ల విజయం సాధించాడు. 5వ సీడ్ డేనియల్ మెద్వదేవ్ ను 6-7, 6-3, 6-4, 6-4తో అధిగమించి తన కెరియర్ లో రెండోసారి వింబుల్డన్ ఫైనల్స్ కు అర్హత సాధించాడు. 2024 ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ నెగ్గిన జోరుతో ఉన్న 21 సంవత్సరాల అల్ కరాజ్..టైటిల్ పోరులో అపారఅనుభవం కలిగిన జోకోవిచ్ ను కంగు తినిపించగలనన్న ధీమాతో ఉన్నాడు. మరోవైపు..తన అనుభవానికి పట్టుదలను జోడించి వరుసగా 6వ వింబుల్డన్ టైటిల్ నెగ్గడం ద్వారా ఫెదరర్ పేరుతో ఉన్న ఎనిమిది టైటిల్స్ రికార్డును సమయం చేయాలని, ఇప్పటి వరకూ మరే ఆటగాడు సాధించని రీతిలో 25వ గ్రాండ్ స్లామ్ టైటిల్ నెగ్గాలని జోకోవిచ్ భావిస్తున్నాడు. ఆదివారం జరిగే టైటిల్ సమరంలో 2వ సీడ్ జోకోవిచ్ ను 3వ సీడ్ అల్ కరాజ్ ఢీ కోనున్నాడు. పురుషుల టెన్నిస్ శిఖరం జోకోవిచ్ తో..ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న పసికూన అల్ కరాజ్ తలపడటం..ఎంత ఆసక్తిగా సాగుతుందో మరి.